ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 41 | ఆదివారం 9 నవంబర్, 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5


Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



## తాత, మామయ్యలను
# ఆదరించిన నేల

### భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే.. పూర్తి చేసి తీరుతాం..
### ఆర్డీటికి అండగా నిలబడతాం... ఎఫ్ ఆర్ ఏ పునరుద్ధరింపజేస్తాం..
### భక్త కనకదాసు జయంతిలో మంత్రి లోకేశ్..

**అనంతపురము, నవంబర్ 8 :**

మా తాత ఎన్టీఆర్, ఇద్దరు మామయ్యలను ఆదరించిన నేల అనంతపురం జిల్లా అని లోకేష్ అన్నారు.భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహానీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

మిగతా.. 2లో



## లోకేష్ ఎంతమందిని
# జైలుకు పంపుతావ్

- లోకేష్ వాళ్ల నాన్నను జైల్లో పెట్టారని అందరినీ జైలుకు ..
- అధికారం శాశ్వతం కాదు..
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో వైసీపీలో భయం లేదు..
- ఆలోచనతో నిర్ణయాలు తీసుకుంటే మంచిది..
- అంబటి రాంబాబు..



**తిరుపతి, నవంబర్ 8 :**

మంత్రి నారా లోకేష్కు కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలియదని ఆరోపించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. అధికారం శాశ్వతం కాదు.. ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలి. మీ నాన్నను జైల్లో పెట్టారని నీకు కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతావా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. 'మంత్రి నారా లోకేష్ రెడ్బుక్ రాజ్యాంగానికి వైఎస్సార్సీపీలో ఏ ఒక్కరూ భయపడరు. మా పార్టీ నాయకులపైన అన్యాయంగా, అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారు. అధికారం ఉంది కదా అని తప్పుడు కేసులు పెడతామని చూస్తే దీని ప్రతిఫలం ఖచ్చితంగా అనుభవించక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికార మదంతో లోకేష్ ఉన్నాడు. తన తల్లిని అంబటి రాంబాబు అవమానించాడు అంటూ లోకేష్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు. విచారించుకోండినేను ఏరోజు ఆయన తల్లిని అవమానించలేదు.నేను మీ నాన్నను జైల్లో పెట్టారని నీకు కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతావా?. ఎంత మందిని జైలులో పెడతారు?. జైల్లో పెడితే బయటకు రామా.. మీరు ఏమైనా చంపేస్తారా. జైల్లో నుంచి మీ నాన్న చంద్రబాబు బయటకు రాలేదా?.ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత మొదలైంది. అన్నీ ప్రజలే (మిగతా 2లో)

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ
### జూబ్లీహిల్స్ ఎన్నికలోనూ అండగా నిలవాలి..
### కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

2లో

## ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

### రాష్ట్రపతితో వెళ్లనున్న డీకే అరుణ

**హైదరాబాద్, నవంబర్ 8 :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే (మిగతా 2లో)

## కాకినాడ జిల్లాలో కారు బీభత్సం


### ముగ్గురు మృతి, చిన్నారులకు గాయాలు

**కాకినాడ, నవంబర్ 8 :**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద 216 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. అన్నవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపునకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైరు ఫంక్చర్ అయ్యింది. దీంతో అదుపుతప్పిన ఆ కారు హైవే బస్ స్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకు పోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకును, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. మోర్త ఆనందరావు (60) మోర్త కొండయ్య (30), కాకాడ రాజు (60) మృతి చెందారు.పలువురికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్సకు తరలించారు...

# ఎమ్మెల్యేల తీరు మారాలి

- 48 మంది ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం
- ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధ...
- వినకపోతే నోటీసుల జారీ..
- పెన్షన్ల పంపిణీకీ దూరం..
- పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తాం...
- ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్



**అమరావతి, నవంబర్ 8 :**

టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పని చేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ (మిగతా 2లో)

# ఇంకెన్నాళ్లీ నిరీక్షణ లోకేష్ బాబూ.!

- అదిగో ఇదిగో అంటూనే వున్నారు...
- ఆర్డీటి లేకపోతే పేదల బతుకులు అంధకారమే..
- ఐపోయిందన్నారు..?
- చేయిస్తామంటున్నారు..?
- ఆర్డీటి సంస్థ ఎఫ్‌సీ ఆర్ ఏ రెన్యూవల్‌పై అనంత ప్రజల్లో అనుమానాలు..

**అనంతపురము, నవంబర్ 8:**

కొంత కాలంగా అదిగో ఇదిగో అంటూనే వున్నారు కానీ ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ఏ ఎప్పుడు పునరుద్ధరణ జరుగుతుందో మాత్రం క్లారిటీ లేదు. గతంలో కూటమి నాయకులు ఆర్డీటికి ఎఫ్‌సీ ఆర్ ఏ వచ్చేసిందని చెప్పడంతో కొంతమంది పత్రికల్లో, సోషల్ మీడియాలో ఇది కూటమి గెలుపు అంటూ హల్‌చల్ చేశారు. కానీ ఆర్డీటి సంస్థ మాత్రం దానిపై నోరు విప్పలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు పలు జిల్లాల్లో ఆర్డీటి సేవల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసిందే. ఆర్డీటి సంస్థ విదేశీ నిధులతో పేదలు అన్ని రంగాల్లో రాణించేలా గత 50ఏళ్లకు పైగా కృషి చేస్తూనే వుంది. కాగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎఫ్‌సీ ఆర్ ఏను పునరుద్ధరణ చేయకపోవడంతో విదేశీ నిధులు రాక ఆర్డీటి సేవలకు బ్రేక్ పడుతోంది. ఇప్పటికే సంస్థ కొన్ని ప్రధానమైన సేవలను




నిలిపివేయడంతో పేదలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్న విషయం అందరికీ తెలిసిందే. ఈనేపథ్యంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు, కేంద్ర హెూం మంత్రి వద్దకూడా ఆర్డీటి ప్రాముఖ్యతను వివరించి ఎఫ్‌సీ ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలని విన్నవించిన విషయమూ విదితమే. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రధానమంత్రికి ఆర్డీటి విషయం విన్నవించినట్లూ కథనాలు వచ్చాయి.. (మిగతా 2లో)

## వైఎస్ వివేకానంద హత్య కేసులో కీలక మలుపు

ఇద్దరు పోలీస్ అధికారులపై కేసు నమోదు



2లో

## బీహార్‌లో ఎన్డీఏ తరపున లోకేష్ ఎన్నికల ప్రచారం

2లో



### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రముఖుల
# జన్మదిన శుభాకాంక్షలు




- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీ
- రాజకీయ నేతలు, సినీ, క్రీడా ప్రముఖులు విష్

**హైదరాబాద్, నవంబర్ 8 :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ (మిగతా 2లో)

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

- కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు
- 22,330 మందికి ఉపాధి కల్పన
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- పలు పరిశ్రమలకు శంకుస్థాపన
- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం




**అమరావతి, నవంబర్ 8 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, (మిగతా 2లో)

### ఆపరేషన్ మొదలుపెడితే వెనుతిరిగేదేలేదు
# స్మగ్లర్లపై ఉక్కుపాదం

- కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం..
- అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరిక..
- అటవీశాఖ అధికారులతో మంత్రి సమీక్ష...



**అమరావతి, నవంబర్ 8 :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన (మిగతా 2లో)

# ఆదరించిన నేల



(మొదటి పేజి (తరువాయి)


తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కళ్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి సవిత తనతో పోట్లాడు తుంటారని.. బీపీ బిల్లలు వేసుకోమని చెప్పానన్నారు. ఆమె శాఖ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. నవంబర్ 8న భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. కర్ణాటకలోని బాడా గ్రామంలో 1509లో జన్మించిన భక్త కనకదాస అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్నతనం నుంచే శ్రీకృష్ణుడికి పరమ భక్తుడు. సాధారణ ప్రజలకూ అర్థమయ్యేలా ఎన్నో కీర్తనలు, గ్రంథాలను రాశారు. తన జీవితాన్ని శ్రీ కృష్ణ పరమాత్మ సేవకు వినియోగించారు. ఈయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి కర్ణాటక ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తుంది. కురబలు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలోనూ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు.

# స్మగ్లర్లపై ఉక్కుపాదం

(మొదటి పేజి (తరువాయి)

సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు. అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు. ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం



(మొదటి పేజి (తరువాయి)

ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ



**హైదరాబాద్, నవంబర్ 8 :**

ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్ వివేకానంద హత్య కేసులో మలుపు

**అమరావతి, నవంబర్ 8 :**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి వివేకా కుమార్తె వైఎస్ సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై తప్పుడు కేసులు నమోదు చేయించిన ఇద్దరు పోలీసు అధికారులపై పులివెందుల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఏఎస్పీ రాజేశ్వర్ రెడ్డి అనే ఇద్దరిపై ఈ కేసులు నమోదయ్యాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు వెలువడిన తర్వాత కేసులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసు 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో జరిగింది. ఆయన ఇంట్లోనే మృతదేహం కనుగొన్నారు. ఈ కేసు సీబీఐకి హైకోర్టు అప్పగించింది. విచారణ సమయంలో ఆరోపణలు, సాక్షుల మరణాలు, తప్పుడు కేసులు చాలా వచ్చాయి 2019-2021 మధ్య, వివేకా హత్య కేసు దర్యాప్తులో సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై రాజేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి నేతృత్వంలో తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపణ. ఇవి కేసు దర్యాప్తును ప్రభావితం చేయడానికి, సాక్షులను బెదిరించడానికి ఉద్దేశించినవని ఆరోపణలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఇటీవల వివేకా కేసు ట్రాన్స్‌ఫర్, మరిన్ని దర్యాప్తులపై తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా, తప్పుడు కేసులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొత్తం 22 మంది సాక్షుల విచారణలో ఈ అధికారుల పాత్ర బయటపడినట్లుగా తెలుస్తోంది. పులివెందుల పోలీసులు శుక్రవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఇది %భాజ% సెక్షన్లు 211 (తప్పుడు కేసు నమోదు), 506 (బెదిరింపు) కింద కేసు రిజిస్టర్ చేశారు. సీబీఐ వివేకా హత్య కేసులో దూకుడుగా దర్యాప్తు చేస్తున్న సమయంలో వివేకా పీఏ కృష్ణారెడ్డి తనను వైఎస్ సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితోపాటు సీబీఐ ఎస్పీ రాంసింగ్ బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంసింగ్ తప్పుడు వాంగ్మూలం ఇవ్వాలని అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చెప్పాలని బెదిరించారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ సంచలనాత్మకమైన హత్య కేసులో దర్యాప్తు జరుపుతున్న అధికారిపై నేరుగా రివర్స్ లో పోలీసులు కేసు పెట్టడం అప్పట్లోనే కలకలం రేపింది. అప్పటి ప్రభుత్వం వివేకా కేసులోసీబీఐపై ఆరోపణలు చేస్తూ రావడతో .. విచారణకు సహకరించలేదని తేలిపోయింది. సీబీఐని తప్పు పట్టడానికి, విచారణను స్లో చేయడానికి ఈ తప్పుడు కేసుల వ్యూహం ఎంచుకున్నారని అనుమానిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆ కేసులన్నీక్వాష్ చేసి.. తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఇప్పుడు కేసులు నమోదు చేశారు. ఒకరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరొకరు సర్వీసులో ఉన్నారు. ఆ అధికారిని సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

# బీహార్‌లో ఎన్డీఏ తరపున లోకేష్ ప్రచారం



**అమరావతి, నవంబర్ 8 :**

ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు. బీహార్‌లో 243 నియోజకవర్గాలకు రెండు దశల్లో జరుగుతున్న ఎన్నికల్లో మొదటి దశ నవంబర్ 6న పూర్తి అయ్యింది. రెండో దశలో 122 నియోజకవర్గాలకు పోలింగ్ నవంబర్ 11న జరగనుంది. తొమ్మిదో తేదీ అంటే ఆదివారం సాయంత్రం ప్రచారం ముగుస్తుంది. ఈ సమయంలో నారా లోకేష్ చివరి రెండు రోజులు బీహార్ లో ప్రచారంచేయాలనిఆదేశించారు.

# పరిశ్రమల గేట్‌వేగా కుప్పం నియోజకవర్గం

**అమరావతి, నవంబర్ 8 :**

ప్రపంచ ప్రఖ్యాత యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని, అందుకు కుప్పం నియోజకవర్గం గేట్‌వేగా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని ఆమె కొనియాడారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అనురాధ అభివర్ణించారు. అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇకపై కుప్పం నుంచే సరఫరా అవుతుందని ఆమె ప్రకటించారు. ఇందుకోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 613 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించడంతో పాటు, లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి అనుబంధ రంగాల్లో వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో భాగమైందని, దానికి కుప్పం ప్రవేశ ద్వారంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ గత 16 నెలలుగా దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. ఆయన అవిశ్రాంత కృషితో ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించగలిగారని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని అనురాధ తీవ్రంగా విమర్శించారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, గంజాయి, కిడ్నాప్‌లు, అత్యాచారాలతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. జగన్ హయాంలో పీపీఏలు రద్దు చేయడం వల్ల ప్రజల సొమ్ము రూ.10,000 కోట్లు జరిమానాగా కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఎన్ని గిమ్మిక్కులు చేసినా, కుట్రలు పన్నినా రాష్ట్రాభివృద్ధిని ఆపలేరన్నారు. రాష్ట్రాన్ని కాపాడేది, జగన్ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని ఆమె స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమను తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జైలుకు పంపుతావ్

(మొదటి పేజి (తరువాయి)

చూస్తున్నారు. రాబోయే మూడేళ్లలో మేమంతా ఎలా బలపడతామో మీరే ఊహించుకోండి. కూటమి ప్రభుత్వానికి ఓట్లు ఎందుకు వేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం అమలు చేయడం లేదని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. వైఎస్ జగన్ పర్యటనకు లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. ఆయన్ను ఓడించాము అనే బాధతో ప్రజలు ఆయన పర్యటనకు తరలి వస్తున్నారు. మీ రెడ్బుక్ బంగాళాఖాతంలో మునగడం ఖాయం. పవన్ కళ్యాణ్.. మీరు 15 ఏళ్లు కాదు జీవితాంతం కలిసే ఉండండి మాకేం నష్టం లేదు. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రస్థాయిలో పెరిగింది మీరు కలిసి ఉంటేనే మాకు కలదు సుఖం. మేము బలపడతాం. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ.. చిరంజీవిని అవమానిస్తే పవన్ కళ్యాణ్ నోరు మెదపలేదు. మీరు పోరాట యోధులు అన్నారు. అన్యాయం జరిగితే సహించరు అన్నారు ఇదేనా?. నువ్వు చెప్తే నమ్మి కాపులందరూ చంద్రబాబుకు ఓటు వేశారు. మీ పోరాట పటిమని గంగలో ముంచేయండి' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఇంకెన్నాళ్లీ నిరీక్షణ లోకేష్

(మొదటి పేజి (తరువాయి)

ఇంతమంది ప్రయత్నిస్తే కచ్చితంగా పని పూర్తవుతుందని జిల్లా పేదల్లో కాస్త ఆశలు చిగురించాయి. కాగా నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా కనిపిస్తోంది కానీ పని మాత్రం పూర్తీ కావడం లేదని జిల్లా ప్రజలు ఉసూరు మంటున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులూ అదిగో ఇదిగో అనడమే తప్పా ఇంతవరకు ఎటువంటి ఫలితం కనిపించకపోవడంతో జిల్లా ప్రజల్లో ఎన్నో అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. కళ్యాణదుర్గంలో జరిగిన కనకదాస జయంతి కార్యక్రమానికి హాజరైన మంత్రి నారాలోకేష్ ప్రసంగిస్తూ ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ ఏ గురించి కూడా మాట్లాడి ఆర్డీటికి అండగా నిలుస్తామన్నారు. గత కొన్ని మాసాలుగా ఇదే తంతు కొనసాగుతోందిగానీ అసలు ఆర్డీటి ఎఫ్ సీ ఆర్ ఏ ఎందుకు కావడంలేదో అర్థం కాక ప్రజలు తలబాదుకుంటున్న పరిస్థితి జిల్లాలో కొనసాగుతోంది. చాలా మంది పేదలకు ఆర్డీటి సంస్థ వేల రూపాయలు చెల్లించి కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాభ్యాసం కొనసాగింజేస్తోంది. విద్యాసంవత్సరం పూర్తీ కావస్తున్న నేపథ్యంలో ఆర్డీటి సంస్థ తమ పిల్లల ఫీజులు చెల్లించకపోతే తమ పరిస్థితి ఏంటని పేదల్లో దిగులు మొదలైంది. పదేపదే నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇక ఎఫ్‌సీ ఆర్ ఏ పూర్తయ్యిందని ఊరించడం, ఆర్డీటి సంస్థ వారు ఇంకా కాలేదని ఉసూరుమనిపించడం షరామామూలుగా మారి పోవడంతో ఎఫ్‌సీ ఆర్ ఏ పూర్తయ్యేంతవరకు అనంత ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. ఇక నారా లోకేష్ చేసిన ప్రసంగంలో ఆర్డీటి సంస్థ సమస్య తెరపైకి రావడంతో కొన్ని మాసాలుగా చెప్తూనే వున్నారు.. ఇంతవరకూ అతీగతీ లేదు.. ఆర్డీటి సంస్థ ఎఫ్‌సీ ఆర్ కోసం ఎన్నాళ్లు నిరీక్షించాలి లోకేష్‌బాబూ ? అని అనంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

# ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి

(మొదటి పేజి (తరువాయి)

ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సిఎం రేవంత్ బర్త్‌డే విష్

(మొదటి పేజి (తరువాయి)

సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు. మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం. ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్ఎస్ఎస్‌కు చెందిన 'జాగృతి' అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# ఎమ్మెల్యేల తీరు మారాలి

## సిఎం చంద్రబాబునాయుడు

(మొదటి పేజి (తరువాయి)

టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.



ఆంజనేయస్వామి చిత్రపటంతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

## ఘనంగా ఆంజనేయస్వామి గ్రామోత్సవం

**యాడికి, నవంబర్ 8 :**
యాడికి చింతావనం ఆంజనేయ స్వామి భక్తులు, మాలదారులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వామివారి చిత్రపటంతో గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం చింతావనం ఆంజనేయస్వామి ఆలయం వద్ద అయ్యప్ప మాలదారులు. కసాపురం ఆంజనేయస్వామి మాలాదారులు. తదితర మాలాదారులకు హక్కులకు చింతామణి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంకాలం ఆంజనేయస్వామి చిత్రపటానికి ప్రత్యేక వాహనం లో అలంకరించి చింతామణి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి కోన సర్కిల్ హాస్పిటల్ కాలనీ. ఎస్సీ కాలనీ లాలప్ప కాలనీ. బస్టాండ్ సర్కిల్ పూరవీధుల గుండా డ్రమ్స్ వాయిద్యాలతో భక్తి గీతాలు నడుమ ఆంజనేయస్వామి వేషధారణలతో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాలాదారులు భక్తులు పాల్గొన్నారు.

## పప్పూరు రామాచార్యుల జయంతి సందర్భంగా రక్తదానం


**తాడిపత్రి, నవంబర్ 8:**
స్వాతంత్ర్య సమరయోధులు, సాధనపత్రిక సంపాదకులు, రాయలసీమ ఉద్యమస్ఫూర్తి శ్రీ పప్పూరు రామాచార్యులు జయంతిని పునస్కరించుకొని శనివారం రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు, టిఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి47వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమనేత తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ శ్రీ పప్పూరు రామాచార్యులు జయంతి సందర్భంగా రాయలసీమ వాసులందరూ స్మరించుకోవాలన్నారు. పప్పూరు రామాచార్యులు బహుముఖ ప్రజ్ఞాశాలిగా తమిళనాడు రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, అనంతపురం జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, శ్రీబాగ్ సృష్టికర్తగా, రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరము తపించిన ఏకైక వ్యక్తియని తెలిపారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన వెంటనే కర్నూలులో రాజధానిని, గుంటూరులో హైకోర్టును ఏర్పాటు చేయించడానికి తన సాధన పత్రిక ద్వారా శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేసేలా అప్పటి మన రాయలసీమ ప్రాంత నాయకులు అప్రమత్తంగా ఉండేలాచేసి, అభివృద్ధి వికేంద్రీకరణ చేసిన దార్శనికుడుగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ధ్రువతారగా శ్రీ పప్పురి రామచార్యులు నిలిచాడని తెలిపారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

## ఎస్సై వీరేష్‌ని సన్మానించిన టిడిపి నాయకులు

**రోళ్ల, నవంబర్ 7 :**
పోలీస్ స్టేషన్లో కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ వీరేష్ ను శుక్రవారం మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఎస్ ఐ వీరేష్ కుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానం చేసిన వారిలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు గొట్టగురికి హేమంత్ కుమార్.మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప,కాకి వైస్ సర్పంచ్ రాజు, నరసింహ మూర్తి, డీలర్ మంజునాథ్, గంగాధర్, కుమారప్ప, హనుమంతరాయప్ప, కృష్ణప్ప, నటరాజు, శనివారప్ప, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ వీరేష్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

## శ్రీవారిని దర్శించుకున్న తత్సంగ్ భక్తులు

**రోళ్ల, నవంబర్ 8 :**
మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో వెలసిన కొత్త తిరుపతి దేవాలయం లో శనివారం హిందూపురం పట్టణానికి చెందిన తత్సంగ్ కమిటీ సభ్యులు శ్రీవారిని ర్శించుకొన్నారు.హిందూపురం నుంచి రెండు బస్ లో దేవాలయానికి చేరుకొన్న తత్సంగ్ కమిటీ సభ్యులు స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అని నినాదాలు చేశారు.



దేవాలయంలో తత్సంగ్ కమిటీ సభ్యులు భక్తులు

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ ఎమ్మెల్సీకి ఆహ్వానం

**గుడిబండ, నవంబర్ 8:**
గుడిబండలో ఈ నెల 13 వ తేదీ వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో జరుగు శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని వాల్మీకి సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుడిబండ వాల్మీకి సంఘం నాయకులు శనివారం మడకశిర పట్టణంలో ఉన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని ఆయన స్వగృహంలో కలిసి ఆహ్వానం పత్రికను అందజేసి ఈ కార్యక్రమానికి తప్పక రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్, చిరు కరుణాకర్, నాగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని తిప్పేస్వామికి ఆహ్వానం అందిస్తున్న నాయకులు

# పూలచెర్లలో రాతిదూలం లాగుడు పోటీలు

### కన్నుల పండువగా గజ గౌరీ ఉత్సవాలు ..

**కనేకల్, నవంబర్ 8 :**
మండల పరిధిలోని పూల చర్ల గ్రామంలో గజ గౌరీ మహోత్సవాల్లో భాగంగా రాతి దూలం లాగుడు పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన ఎద్దులకు బహుమతులు సైతం అందించారు. జొన్నగిరి అద్దంకి చెందిన మస్తాన్ యాదవ్ ఎద్దులు 5058 అడుగులు రాతి దూలం లాగి మొదటి బహుమతి 20000 రూపాయలను నగేష్ రెడ్డి,విజయ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. రెండవ బహుమతి కింద బొమ్మనహాళ్ మండలానికి చెందిన గోవిందవాడ గురుస్వామి ఎద్దులు 4925 అడుగులు దూరం లాగి రెండో బహుమతి కింద 15 వేల రూపాయలు గ్రామ ప్రజలు చేతుల మీదుగా అందించారు. మూడు నాలుగు బహుమతులలో యాదవ రాజు నాయుడు పులికొండ, లింగ దాహోల్ ఎర్రి స్వామి ఎద్దులు 4500 అడుగులు లాగి చెర్రీ 7500 రూపాయలు చొప్పున ఇద్దరికీ వెంకట్ రెడ్డి బషీర్ చేతుల మీదుగా అందించారు. ఐదవ బహుమతి క్రింద 4459 అడుగులు రాతి దూలం పెద్ద కౌకుంట్ల గాలి శీనప్ప ఎద్దులు భీష్మ యువత చేతుల మీదుగా 3000 రూపాయలు బహుమతి అందుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోటీలు దగ్గరుండి నిర్వహించిన కనేకల్ పోలీసులకు గ్రామ ప్రజలు శాలువాలతో సత్కరించి గౌరవించారు.



రాతిదూలం లాగుడు పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న ఎద్దుల యజమానికి రూ.20 వేల బహుమతి అందిస్తున్న గ్రామ ప్రజలు



పోలీసులను శాలువాతో సత్కరిస్తున్న గ్రామ ప్రజలు

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి చతుర్దశ వార్షికోత్సవం

**తాడిపత్రి, నవంబర్ 8:**
స్థానిక ఏటిసందులో వెలిసిన శ్రీ పెద్దమ్మ తల్లి పురాతన ఆలయం ఆధునీకరించి 13వసంతాలు పూర్తి చేసుకొని, శ్రీ పెద్దమ్మ తల్లి చతుర్దశ (14వ) వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మెయిన్ బజార్ లోని ఆర్.వి.స్వామి కళ్యాణమండపము నుండి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయము వరకు పసుపు వస్త్రధారులైన మహిళలు తలపై బోనాలు పెట్టుకొని మంగళవాయిధ్యముల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయం చురుకోగా, ఆలయ అర్చకులు సుదర్శన శర్మ శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారికి పంచామృత, నవవిధ అభిషేకములు, మహామంగళహారతి తీర్థప్రసాద వినియోగము గావించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, చిక్యాల నాగ గణేష్, కవితలు అమ్మవారికి పట్టుచీరలు సమర్పించిచారు. మధ్యాహ్నం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి గ్రామోత్సవము ఆలయము నుండి ఆర్.వి. స్వామి కళ్యాణ మండపము, గాంధీ సర్కిల్ నుంచి ఓంశాంతి నగర్ మీదుగా ఆలయము వరకు నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలి వచ్చారు. శ్రీ కంబగిరిస్వామి జ్యువెలర్స్ వారు పూల అలంకరణ, సురేష్ కూరగాయలు సమర్పించారు. ఈకార్యక్రమంలో శ్రీ పెద్దమ్మతల్లి కమిటి సభ్యులు సుబ్బయ్య, ఎరుకలప్ప, సుబ్రమణ్యం, గణేష్, ప్రసాద్, శ్రీనివాసులు, నాగరాజు శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ కమిటి సేవా సమితి మహిళలు ముత్యాల మణి, మెహరూన్, నాగమణి, అంకాలమ్మ, భార్గవి, మంజుల పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ పెద్దమ్మ తల్లి



ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న మహిళలు

# గోసంరక్షణ బాధ్యత యజమానులదే

### భారమైతే విశ్వహిందూ పరిషత్‌కు అప్పగించండి .. విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు రవిచంద్ర..

**కనేకల్, నవంబర్ 8 :**
గోవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత గోయజమానులదేనని విశ్వహిందూ పరిషత్ కనేకల్ ప్రఖండ అధ్యక్షుడు రవిచంద్ర తెలిపారు. మండలంలో గోవులను యజమానులు ఇష్టారాజ్యంగా బయటికి వదిలి వేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గోవులు ప్రధాన రహదారుల్లో అడ్డంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆహారం కోసం చిరు వ్యాపారుల దుకాణాలపైకి వెళ్లడం, వాహనాల్లో ఉన్నపుడు వాటిని ధ్వసం చేస్తున్నాయన్నారు. రోడ్లపై తిరుగుతున్నపుడు చిన్న పిల్లలు , వయోవృద్ధులు గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గోవులు రోడ్డులో పడి ఉన్న చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు, పేపర్లను తినడం వల్ల రోగాల బారిన పడి మృతి చెందుతున్నాయన్నారు. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత గో యజమానులదేనని అన్నారు. యజమానులకు గోవులను రక్షించుకు నే స్తోమత లేకపోతే విశ్వహిందూ పరిషత్‌కు తెలియజేస్తే వాటిని గోశాలకు తరలించి సంరక్షిస్తామని తెలిపారు. భారతదేశంలో ఆవులకు ప్రత్యేకించి హిందూ సనాతన ధర్మంలో సకల దేవతలు కొలువైన ప్రత్యక్ష దైవంగా భావిస్తామన్నారు. కాబట్టి వాటి సంరక్షణ బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దత్తాత్రేయ స్వామి కార్యదర్శి బాలిక నాగరాజు, బజరంగ్దళ్ రాచర్ల రమేష్ కోశాధికారి కురబ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

# శ్రీ భక్త కనకదాసు బాట సమస్త మానవాళి బాట..

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్..

**రోళ్ల, నవంబర్ 8 :**
భక్తి పారవశ్యంతో సమాజ సేవకు శ్రీకారం చుట్టిన గొప్ప తత్వవేత్త వాగ్గేయకారుడు, కవి, పోరాటయోధుడు, సమస్త మానవాళికి మార్గదర్శకుడు హరిదాసు కీర్తనలు పాడుతూ లోక కళ్యాణం కోసం పరితపించే ఆదర్శప్రాయుడు శ్రీ కనకదాసు అని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్ అన్నారు. కురుబ కులంలో పుట్టిన పీఠాధిపతిగా భావిస్తున్న శ్రీ కనకదాసు కర్ణాటకలోని బాడా ప్రాంతంలో బీరప్ప బచ్చమ్మలకు తిమ్మప్పగా పుట్టి హరిదాసు కీర్తనలే పాడి కనకదాసుగా పేరు పొందారన్నారు. శ్రీ భక్త కనకదాసు 118 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లేపాక్షి మండలం చోళసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె హరిప్రసాద్ స్వీయ రచన చేసిన శ్రీ భక్త కనకదాసు జీవితచరిత కవిత శీర్షికన పాట రూపంలో ప్రజలకు అందించారు.

కురుబల కులదైవమై వెలిగిన
ఓ కనకదాసువో
కులాల ఆత్మల పాలిట పరమాత్మగా వెలిగిన ఓ హరిదాసువో...
మానవ ధర్మం మానవత్వం మనుషులకర్థం
సమ సమాజం అంటూ రేపటి భవితకు
చరితకు నవతకు యువతకు శ్రీకారం చుట్టిన
ఓ కనకదాసుడా...
కర్ణాటకనా ధారువాడ బాడాలోనా బీరప్ప
బచ్చమ్మలకు తిమ్మప్పగా
పుట్టి నీవు ...చేతిలోన చిడతలు బట్టి
మెడలోన తంబుర దాల్చి భుజముపై గొర్రె ఉన్ని
కంబళి కప్పి మనసు విప్పి మాట కలిపి
సాయుధ పోరాటమే సలిపి తిమ్మనాయుడివై
వెలిగి నీవు విజయనగర రారాజులకీర్తిలో
కనకదాసువై నిలిచావయ్యా...
హలంపట్టి పొలం దున్ని
చేతి కందిన నిధిని పొంది
చెన్నకేశవుడినే నిలిపావయ్యా
కనకదాసుగా మెరిసావయ్యా కురబల
పీఠాధిపతిగా పూజించామయ్యా...
కోనకోన మంత్రం బలికి బండరాయిని
మాయం చేసి గంగాదేవికి దారి చూపి
భూలోకాన కనకదాసు మహిమనే
చాటావయ్యా...
ఉడిపిలోనా గుడిలోన
హరిదాసుడని బయటికి తరిమి అంటరాని
వాడిగా ముద్ర వేస్తే...
ఆ కిటికీలోనే తొంగి చూసి హరిదాసుగా
కీర్తనలే పాడి



శ్రీ భక్త కనకదాసు విగ్రహం ముందు పాట విడుదల చేస్తున్న హరిప్రసాద్




శ్రీ భక్త కనకదాసు విగ్రహం వద్ద ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్

ఆ శ్రీహరినే కొలిచావయ్యా
ఆ శ్రీహరిని తిరిగించావయ్యా..
ఆ శ్రీకృష్ణ పరమాత్మనే కొలిచావయ్యా...
శ్రీ కనకదాసు మహిమనేచాటి
కనక కిండిగా నిలిచావయ్యా...
నాను హోదరే హోగుబేకు
స్వర్గ ఎల్లా నోడుబేకు
అల్లఇల్లందురే యారు హోగల్లా
అదుక్కే అందుకే అదుక్కే
నాను నాను హోగు బేకు
స్వర్గ ఎల్లా నోడు బేకు...
ఐకమత్యమే మహాబలమని
కలిసి ఉంటే కలదు సుఖమని ఊరు ఊరు
వాడ వాడ
పల్లె పల్లె వల్లే వేసిన
ప్రభంజనమే కురబలన్నా...
కనకదాసు కలలుగన్న సమసమాజమే
రావాలన్నా ...

## గరిక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, నవంబర్ 8:**
కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 18వ రోజున సంకటహర చతుర్థిని పునస్కరించుకొని శనివారం గరికతో విశేష అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించిన అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని, గర్భగుడిని గరిక, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, మహామంగళహారతి ఇచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.



గరిక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

## చండీ హోమానికి రావాలని మెట్టుకు ఆహ్వానం

### బజాజ్ షోరూం యజమాని తిప్పేస్వామి..

**కనేకల్, నవంబర్ 8 :**
ఈనెల 15వ తేదీన నిర్వహించే చండీ హోవమానికి రావాలని రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డిని కనేకల్ బజాజ్ షోరూం యజమాని తిప్పేస్వామి ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం రాయదుర్గంలో మెట్టు స్వగృహంలో ఆయనను కలిసి ఆహ్వానపత్రిక అందించారు. హోమం స్థానిక ఉమాదేవి అమ్మవారి స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరై అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. తిప్పేస్వామి వెంట కనేకల్ మండల వైసీపీ కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, మారంపల్లి మారెన్న,వేమన, నాగరాజు తదితరులు ఉన్నారు.



మెట్టును ఆహ్వానిస్తున్న బజాజ్ షోరూం యజమాని తిప్పేస్వామి, వైసిపి నాయకులు

## ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా మౌలాలి ఎంపిక

**యాడికి, నవంబర్ 8 :**
ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా మౌలాలి ఎంపికయ్యారు. గుంతకల్ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఎన్నికలలో యాడికి మండలం నిట్టూరు గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌలాలిని యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆగస్టు ఒకటో తేదీన ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. అందులో భాగంగా గుంతకల్ ఆర్డీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎన్నికలో ఏపీ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా మౌలాలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీ నారసింహస్వామి

**తాడిపత్రి, నవంబర్ 8:**
మండల పరిధిలోని ఓబులేసు కోనలో కార్తీకమాసం మూడవ శనివారం సందర్భంగా ఓబులేసుకోన శ్రీలక్ష్మీనారసింహస్వామి ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీ నారసింహస్వామి



ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీనరసింహస్వామి

## నార్సింపల్లిలో కార్తీక దీపోత్సవం

**బత్తలపల్లి, నవంబర్ 8:**
కార్తీక మాసం పురస్కరించుకొని తాడిమర్రి మండలంలోని నార్సింపల్లి గ్రామంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ ను అర్చకులు ప్రత్యేక అలంకరణలు చేసి దర్శన భాగ్యం కల్పించారు. గ్రామంలోని మహిళలు వేకువజామనే స్నానాలు ఆచరించి తులసి పూజ,నోములు ఉపవాసాలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించి దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా మహిళలు దేవాలయంలో పిండి ముగ్గులు వేసి ఆ పైన ఉసిరి నిమ్మపండు అనంతరం తొక్కలతో నేతి దీపారాధన చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయాల నిర్వాహకులు స్వామివారికి అభిషేకించిన తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్తీక మాసం కావడంతో గ్రామంలోని ఆలయాల్లో కార్తీక శోభను సంతరించుకున్నాయి.



జ్యోతులతో వస్తున్న మహిళలు

## పిఎన్ పాళ్యంలో ఘనంగా జ్యోతుల ఉత్సవాలు

**గుడిబండ, నవంబర్ 8:**
మండల పరిధిలోని పిఎన్ పాళ్యంలో శనివారం శ్రీ భక్త కనకదాసు జయంతి పురస్కరించుకొని ఘనంగా జ్యోతుల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలు భక్తులు శ్రీ కనకదాసు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బియ్యం పిండితో తయారుచేసిన జ్యోతులను మోసుకొని గ్రామ పురవీదుల గుండా ఊరేగింపుగా వెళ్లి శ్రీ కనకదాసు జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఆకట్టుకొంది. అనంతరం శ్రీ కనకదాసు యొక్క సేవలు వారి విశిష్టతను వారి హరికథలు పలువురు వివరించారు.



మంత్రి లోకేష్‌తో కలిసి కనకదాసు విగ్రహావిష్కరణలో పాల్గొన్న అనంత శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న కారు

### వ్యక్తికి తీవ్రగాయాలు..

**బత్తలపల్లి, నవంబర్ 8 :**
అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల కేంద్రమైన బత్తలపల్లిలో శనివారం ద్విచక్రవాహనాన్ని, కారు ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బత్తలపల్లికి చెందిన బిల్లే గంగాధర్ తన పొలంలోని పశుగ్రాసంను తీసుకొని ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తున్నాడు. ఇదే సమయంలో ధర్మవరం నుంచి అనంతపురం వెలుతున్న కారు ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు బిల్లే గంగాధర్ తీవ్రంగా గాయపడ్డాడు. కారులోని వ్యక్తులు అంబులెన్సుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ లోకి క్షతగాత్రున్ని ఎక్కించి కారు వెళ్లిపోయింది. గంగాధర్ కాళు ,, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. తలలో రెండు చోట్ల గాయాలు కావడంతో ఎనిమిది కుట్లు పడ్డాయి. కంటి వద్ద తీవ్ర గాయమైనట్లు తెలిపారు. క్షతగాత్రుడు పోలీసులకు సమాచారం అందించారు.



ప్రమాదంలో గాయపడిన బిల్లే గంగాధర

## ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు

### కురబల ఐక్యత.. మహనీయుని ఘనత..

**బత్తలపల్లి, నవంబర్ 8 :**
కురబ కులస్తులకు ఆరాధ్య దైవం భక్త కనకదాసు అని పలువురు వక్తలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని కురుబ సోదరులు రాజకీయాలకు అతీతంగా ఏకమై ఐక్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.భక్త కనకదాస చిత్రపటానికి కురుబ సోదరులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం, మండలంలోని కురుబ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కనకదాసు గొప్పతనాన్ని చాటే నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కురుబ నాయకులు మాట్లాడుతూ కురుబ సమాజానికి కనకదాస ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. కనకదాస కేవలం కవి మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప సామాజిక తత్వవేత్త అని కొనియాడారు.ఆయన తన కీర్తనలు,రచనల ద్వారా సమాజం లో నెలకొన్న అసమానతలు, కుల వివక్ష వంటి రుగ్మతలపై గొప్ప సందేశాలు అందించారని తెలిపారు.కులమెందులో వంటి తన కీర్తనల ద్వారా కులమత భేదాల గోడలను చెరిపివేసేందుకు కృషి చేశారని, ఆయన బోధనలు నేటికీ ఆదర్శనీయమని ఉద్ఘాటించారు.ఐక్యతతోనే సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధ్యమని కనకదాస నిరూపించారని, ఈ జయంతి సందర్భంగా కురుబలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో కురుబ సంఘాల నాయకులు, సభ్యులు,



భక్త కనకదాస జయంతిని నిర్వహిస్తున్న కురబ సోదరులు

మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కనకదాస జయంతి మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కోటి సురేష్ కుమార్, కోటి నరేష్ కుమార్, బ్యాల్ల పెద్దయ్య, ఆకులేటి వీరనారప్ప, కోటి సూర్యప్రకాష్ బాబు, కోటి సుధ, బిల్లే సూరి, బిల్లే వెంకటనారాయణ, కొంకా ప్రసాద్, గవ్వల రమేష్, ఎర్రయపల్లి శ్రీకాంత్, కొంకా గాంధీ, బిల్లే పోతలయ్య, బిల్లే రవి, విశ్వనాథ్, కమతం మల్లేష్, శంకర్, కమతం లక్ష్మీనారాయణ, మిడతల నాగరాజు, గంటాపురం అప్ప స్వామి, మిడతల లక్ష్మీనారాయణ, ఆకులేటి భాస్కర్, లింగారెడ్డిపల్లి రాఘవ లతోపాటు పలువురు కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శిబిరం

**అమరాపురం, నవంబర్ 8:**
. హిందూపురం శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ -2 ప్రత్యేక శిబిరం ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ .వీరభద్రప్ప ఆధ్వర్యంలో బేవనహళ్లి గ్రామంలో ఈ శిబిరం నిర్వహించారు. సమాజసేవ, అనుభవ పూర్వక అభ్యాసం ద్వారా సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ శిబిరం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛభారత్ కింద మొక్కలు నాటడం, విద్య అభ్యసించడం నిరుద్యోగం, 150వ వందేమాతరం వేడుకలు, ర్యాలీ నిర్వహించారు.
శిబిరం ముగింపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వీరభద్రప్ప



ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పాల్గొన్న వలంటీర్లు, గ్రామస్తులు, అధ్యాపకులు



మాట్లాడుతున్న బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వీరభద్రప్ప

మాట్లాడుతూ ఇలాంటి శిబిరాల వల్ల విద్యార్థులలో నైపుణ్యం పెంపొందుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు చేయడానికి ఐకమత్యం ఎంతో అవసరమని తెలిపారు వాలంటీర్లకు కృషిని అభినందించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ సుప్రియ మాట్లాడుతూ వాలంటీర్లు చేసిన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. సహకరించిన బెవనహళ్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మమత, కార్తికేయ, దివాకర్, భాస్కర్ పాల్గొన్నారు. శిబిరం ముగింపు సందర్భంగా జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులు ఈరన్న జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు ..

**రోళ్ల, నవంబర్ 8 :**
తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు జి. కె. ఈరన్న జన్మదిన వేడుకలను శనివారం నాయకులు, కార్యకర్తలు, నడుమ ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక సింగల్ విండో సొసైటీ కార్యాలయం ఆవరణంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. శాలువా కప్పి, పూలమాల లేసి శుభాకాంక్షలు



జి కె ఈరన్నకు కేక్ తినిపిస్తున్న దాసిరెడ్డి,పాండురంగప్ప



జి కె ఈరన్నకు కేక్ తినిపిస్తున్న యువ నాయకులు ఆనంద్

తెలిపారు. ఈకార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప,విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్ కుమార్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువ నాయకులు ఆనంద్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,వైస్ సర్పంచ్ రాజు,నాయకులు హనుమంతరాయప్ప, శనివారప్ప, ఈశ్వరప్ప, కుమారప్ప,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుమంత్‌కు టిడిపి నేతల సన్మానం

**అగళి, నవంబర్ 8 :**

అగళి ఎస్సై సుమంత్‌ను మండల టిడిపి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రెండు రోజుల క్రితం ఎస్సైగా సుమన్ పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జెడ్పిటిసి ఉమేష్,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసాచార్, కోడిపల్లి రమేష్,తదితరులు ఎస్ఐకి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, ఎంపిటిసి చంద్రప్ప, మాజీ సర్పంచ్ రవికుమార్,మాజీ ఎంపీపీలు నరసింహప్ప, మల్లేష్, ఇరిగేపల్లి సర్పంచ్ సోదరుడు యువ నాయకుడు మంజునాథ్,ఇరిగేపల్లి మాజీ సర్పంచ్ నింగన్న,బిసి సెల్ నాయకులు రాజగోపాల్,




ఎస్సై సుమంత్‌ను సన్మానిస్తున్న మండల టిడిపి నాయకులు

నందకుమార్,గురునాథ్, నాగరాజు, రఘు,డీలర్ మంజునాథ్,అఖీంసాబ్, కసాపురం శివన్న తదితరులు పాల్గొన్నారు.




ఎస్సై సుమంత్‌ను సన్మానిస్తున్న జెడ్పిటిసి ఉమేష్

## హెచ్‌డిహళ్ళి బైలాంజనేయ స్వామికి వెండిహారం అందజేత

### జెడ్పిటిసి ఉమేష్ దంపతులు..

**అగళి, నవంబర్ 9 :**
మండల పరిధిలోని ఉల్లేకెర దేవరపల్లి గ్రామ సమీపాన వెలసిన ఆంజనేయ స్వామికి అగళి మండల జడ్పిటిసి ఉమేష్ దంపతులు శనివారం వెండి హారం అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి హారాన్ని ఆంజనేయ స్వామికి అలంకరించారు. కార్తీక మాసం శనివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయాన్ని అభివృద్ధి పరచడంలో భాగంగా స్వామి వారికి తమవంతుగా తమ సొంత ఖర్చులతో తయారు చేయించిన వెండి హారాన్ని సమర్పించిన జడ్పిటిసి ఉమేష్ దంపతులకు దేవాలయ కమిటీ సభ్యులు, ఉల్లేకెర దేవరపల్లి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. జడ్పిటిసి ఉమేష్ కుటుంబానికి ఆ దేవదేవుడు అన్ని విధాలవ ుంచిచేయాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహప్ప తదితరులు ఉన్నారు.



వెండిహారాన్ని అందిస్తున్న జడ్పిటిసి ఉమేష్ దంపతులు



వెండి హారాన్ని అర్చకులకు అందిస్తున్న జడ్పిటిసి ఉమేష్ దంపతులు

## నందరాజనపల్లిలో గౌరీదేవి కొంతెమ్మల విగ్రహాల నిమజ్జనం

**అగళి, నవంబర్ 8 :**
మండల పరిధిలోని నందరాజనపల్లి గ్రామం ఎస్సీ కాలనీ యువతుల, ు మహిళలు చందాలు వేసుకుని గౌరీదేవి, కొంతెమ్మ విగ్రహాలను ప్రతిష్టించారు. మాజీ సర్పంచ్ నింగన్న ఆధ్వర్యంలో కార్తీక మాసం ప్రారంభం కాగానే గౌరీదేవి, కొంతెమ్మను ప్రతిష్టించారు. గత 15 రోజులుగా భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు నిత్య పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అమ్మవార్లను అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అనంతరం ట్రాక్టర్ లో కూర్చోబెట్టి రంగురంగుల దీపాలతో అలంకరించి డీజే పాటలతో మహిళలు నృత్య నాట్యాలు చేసుకుంటూ గ్రామంలో వాడవాడలా ఊరేగింపు నిర్వహించి నీళ్లలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఎస్సీ కాలనీ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గౌరీదేవిని ఊరేగిస్తున్న దృశ్యం



గౌరీదేవిని నిమజ్జనానికి సిద్ధం చేస్తున్న మహిళలు

## శ్రీ శనీశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

**అమరాపురం, నవంబర్ 8:**
అమరాపురం మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో శ్రీ శనీశ్వర స్వామికి శనివారం భక్తాదులు కార్తీక మాసం సందర్భంగా అఖండ పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సుదర్శన హెూమం, నవగ్రహ పూజ, అభిషేకం, భక్తులు తెచ్చిన వివిధ పూలగుచ్చాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ ప్రధాన అర్చకులు నవీన్ స్వామి, భోజరాజు స్వామి వీరి చే విశేష పూజలను నిర్వహించారు.. కార్తీక మాస ప్రత్యేక పూజలను బసవనపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి అనసూయమ్మ ఎం. రామచంద్రప్ప, ధనస్సు, రచన కుటుంబ సభ్యులచే నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలను అర్చకులు భక్తులకు అందజేశారు. పూజా కార్యక్రమాలకు భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు.




శ్రీ శనీశ్వర స్వామికి పూలతో అలంకరణ హెూమం నిర్వహిస్తున్న దృశ్యం



పూజల్లో పాల్గొన్న భక్తులు

# రాష్ట్రస్థాయికి ఎంపికైన జెడ్పీ పాఠశాల విద్యార్థులు

**పెద్దకడబూరు, నవంబర్ 8 :**
ఈ నెల 7న కర్నూలులో జరిగిన స్కిల్ కాంపిటేషన్ లో పెద్దకడబూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఖాదర్ బాషా, చిన్న ఆర్ఎఫ్టీ ఓటింగ్ మిషన్ అనే అంశంపై జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా రాజేశ్వరమ్మ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులలో నైపుణ్యాల ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నైపుణ్యాలు విద్యార్థులలో ఉంటే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని, నేటి యువతలో నైపుణ్యతలేమి ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. కావున నేటి విద్యార్థులైన రేపటి పౌరులలో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం, నైపుణ్యాభివృద్ధి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు గైడ్ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జెడ్పీ పాఠశాల విద్యార్థులు

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

కోసిగి, నవంబర్ 8 :
కోసిగి మండలం జంపాపురం గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శనివారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జంపాపురం గ్రామ సర్పంచ్ హరోన్ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రాలయం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బండారు హనుమంతు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ కోసిగి మండలం అధ్యక్షులు సామేలు మాదిగ, తాలూకా నాయకులు దేవన్న మాదిగ, సాల్మన్ మాదిగ, జయన్న మాదిగ, మండల నాయకులు ప్రకాష్ మాదిగ , నరసింహులు మాదిగ, ఉరుకుందపు నరసయ్య, నాగరాజు , జంపాపురం గ్రామ పెద్దలు యేసయ్య ,కొండయ్య, ఆదాము, యువకులు ప్రకాష్, పురుషోత్తం, మనోహర్ ,బసప్ప, అబ్రహం తదితరులు పాల్గొన్నారు


జంపాపురంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి

**కోసిగి, నవంబర్ 8 :**
కోసిగి గీత ఆశ్రమంలో శనివారం కురువ సంఘం కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఘనంగా నిర్వహించడచారు. అవసరం గ్రామంలో కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ భక్త కనకదాసు చిత్రపటానికి కురువ సంఘం సీనియర్ నాయకులు మల్లయ్య, జెడే తాయన్న, కురువ ముక్కన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కురువ సంఘం మండల నాయకులు వీరేష్ మాట్లాడుతూ కురువ కుల ఆరాధ దైవం శ్రీ భక్త కనకదాస గొప్ప తత్వవేత్త అని అన్నారు. శ్రీ భక్త కనకదాసు తన తత్వాలు, కీర్తనలతో సమాజ మార్పు, సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు . శ్రీ భక్త కనకదాసు చూపిన మార్గంలోనే మనమందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూటాల ఈరన్న, బోలందొడ్డి నరసన్న, బోలందొడ్డి వీరేష్, రమేష్, వీరేష్, రామకృష్ణ, చిన్న వీరేష్, పెద్ద వీరేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ భక్త కనక దాస చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

# ఉర్దూ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**ఎమ్మిగనూరు నవంబర్ 8:**
ఎమ్మిగనూరు పట్టణ ఉర్దూ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి కుటుంబ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కోటప్ప, ఉపాధ్యాయులు రోహిణి కుమారి, నిసార్ అహ్మద్, అంబయ్య, నాగరాజు, అబ్దుల్ కలాం, అబ్దుల్లాజీ, చాంద్ బాషా, జహీరా మోబినా, టీడీపీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి


శ్రీకృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

# శ్రీకృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగం

**ఎమ్మిగనూరు నవంబర్ 8:**
ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో 8వ రోజు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ మహా యజ్ఞంలో భాగంగా గణపతి లక్ష్మీ గణపతి సుదర్శన నవగ్రహ హోమముల్లో పాల్గొని, పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలో నియోజకవర్గవ్యాప్తంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.


శ్రీకృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగంలో భాగంగా శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

**ఆదోని, నవంబర్ 8:**
ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధిలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్‌లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా, ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.


ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు



# పనుల్లో పొరపాటు వల్ల విద్యుత్ అంతరాయం

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్..

**విశాఖపట్నం నవంబర్ 8:**
ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయని కింగ్ జార్జ్ ఆసుపత్రి పై దుష్ప్రచారాలు చేస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. కేజీహెచ్ లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి, రోగులు ఇబ్బందులు పడ్డారని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఆయన తీవ్రంగా స్పందించారు. కేజీహెచ్ క్రిటికల్ వార్డు వద్ద వాటర్ పైప్ లైన్ ముందుకు జరిపే పనులు కోసం గోతులు తీస్తుండగా జెసిబి బకెట్ తగిలి కిందనున్న విద్యుత్ కేబుల్ లైన్లు తెగిపోయాయని తెలిపారు. దీనివలన మధ్యాహ్నం రెండు నుంచి విద్యుత్ సరఫరా కొన్ని యూనిట్లకు నిలిచిపోయిందని వివరించారు. కేజీహెచ్ యాజమాన్యం వెంటనే స్పందించి వాటర్ పనులు చేస్తున్న ఏపీఎంఎస్ఐ డిసి నిర్వాహకులకు తెలియజేశారు. అలాగే విద్యుత్ శాఖ ఎస్ఈ, డిఈ ఏఈలకు సమాచారమిచ్చి రిపేర్లు చేయమని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించే విద్యుత్ కేబుల్ లైన్లు రిపేరు చేసే పనులను చేపట్టారు. ఈలోగా కేజీహెచ్ లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఉండేందుకు సిబ్బంది అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ వార్డులకు ఐదు జనరేటర్ల ద్వారా విద్యుత్ సరఫరాని అందించారు. రాత్రి రెండు గంటల సమయంలో విద్యుత్ కేబుల్ రిపేర్లు పూర్తి చేసి విద్యుత్ పునరుద్ధరణ చేశారు. దీనివలన కేజీహెచ్ లో చికిత్స తీసుకుంటున్న రోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేవి అనే మహిళ సీరియస్ కండిషన్లో ఆసుపత్రిలో చేరిందని తెలిపారు.

# కళాకారులతో కళాభిషేకం

**ఆదోని, నవంబర్ 8:**
ఆదోని శ్రీ అనంత మంగళయన స్వామి దేవాలయం కాంప్లెక్స్‌లోని శ్రీ లలిత కళా సేవా సంస్థ కార్యాలయంలో నందు అనంతపురం జిల్లా తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ అంజన్నప్ప ఆదోని డివిజన్ కళాకారులతో కళాభిషేకం నిర్వహించారు. ప్రముఖ హార్మోనిస్టు స్వర్ణ కంకణ గ్రహీత రుద్రాక్షలు మహేష్ , డాక్టర్ జీ.నల్లారెడ్డి, వల్లి సాబ్ , చిగు లక్ష్మణ యాదవ్, దస్తగిరి, సీనియర్ తబలిస్ట్ రాముడు, సీనియర్ హార్మోనిస్టు శివ రాముడు, చిన్న పెండకల్లో రాయుడు, మహానంది, మునుస్వామి, భీమిరెడ్డిని ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా విశ్రాంతి తహసీల్దార్ షేక్షావలి, భీమిరెడ్డి, సోమశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నల్లరెడ్డి మాట్లాడుతూ అంజనప్ప తమ కళాభిషేకం ద్వారా కళాకారులలో ఉన్న కలను వెలికితీయడం ద్వారా కళాకారుల్లో ఉత్సాహం నింపుతున్నారన్నారు. ఆదోని ప్రాంతం కళాకారులలో ఉన్న గొప్పతనాన్ని సమాజానికి అందజేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో జరగాలన్నారు. కళాపోషకులు ప్రభుత్వం వారు కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం కళాకారులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కలిగించాలని, ఇళ్ల స్థలాలను కేటాయించాలని , ప్రతి నాటకానికి కొంత ఆర్థిక సహకారాన్ని అందించాలన్నారు. దిగజారిపోతున్న నైతిక విలువలో మరల సమాజంలో నిలబడాలంటే కళాకారులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. అంజనప్ప తేనె తెలుగు ఛానల్ ద్వారా అందరికీ ప్రశంసాపత్రాలు అందించారు.


కళాకారులను సన్మానించిన తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ అంజన్నప్ప


కళాకారులను సన్మానించిన తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ అంజన్నప్ప

# ఆటో డ్రైవర్లకు అవగాహన

## టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 08**
ఎమ్మిగనూరు పట్టణంలో ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పని సరిగా లైసెన్స్ దగ్గర ఉంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. లైసెన్ లేని, నెంబర్ ప్లేట్లు లేని ఆటోలకి జరిమానా విధిస్తామన్నారు. తాగి ఆటోలు నడిపితే మీ ప్రాణాలు కోల్పోవడమే గాక ప్రయాణికుల ప్రాణాలు తీసినవారవుతారన్నారు. అవేర్నెస్ ప్రోగ్రాంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న

# కార్యకర్తలు యాక్టివ్‌గా ఉంటే టీడీపీకి తిరుగే ఉండదు

## మంత్రి నారాయణ..

**నెల్లూరు, నవంబర్ 8:**
తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం యాక్టివ్ గా ఉంటే టిడిపికి తిరిగేలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు, నాయకులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు భేష్

## కేంద్ర వైద్య బృందాలు..

**అమరావతి, నవంబర్ 8:**
వైద్య, ఆరోగ్య శాఖ సేవలు రాష్ట్ర ప్రజలకు బాగా అందుతున్నాయని కేంద్ర వైద్య బందాలు ప్రశంసించాయి. మాతా శిశు సంరక్షణ సేవలు ప్రజలకు చేరువలో ఉన్నాయని, ఆసుపత్రుల్లో అందే చికిత్సలపట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తంచేశారని కేంద్ర వైద్య బృందాలు పేర్కొన్నాయి. దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అవగాహన పెరిగినందున ఎన్‌సిడి స్క్రీనింగ్ కు స్పందన ఎక్కువగా కనిపిస్తోందని వెల్లడించాయి. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం, గ్రాట్యుటీ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించడం ప్రశంసనీయని వ్యాఖ్యానించాయి. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, సిహెచ్‌వోలు స్థానికులతో మమేకమై సేవలందిస్తున్నారని కితాబునిచ్చాయి.

కేంద్ర వైద్య బృందాలు (17వ కామన్ రివ్యూ మిషన్ )పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో 4 రోజుల చొప్పున విడివిడిగా ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా స్థాయిలోని ఆసుపత్రుల వరకు కలిపి 19 ఆసుపత్రులను సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించాయి. రోగులను మాత్రమే కాకుండా సమీప ప్రాంతాల్లోని స్థానికుల(కమ్యూనిటీ)ను కూడా నేరుగా కలుసుకుని వైద్య ఆరోగ్య శాఖ తరపున అందుతున్న సేవల గురించి కేంద్ర వైద్య బందాలు ఆరా తీశాయి. గమనించిన అంశాలతో ఈ రెండు బృందాలు ఉమ్మడిగా తయారు చేసిన ప్రాథమిక నివేదికలోని ముఖ్యాంశాలను శనివారం ఉదయం మంగళగిరిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధరరావు, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం ఆఫీసర్లకు వివరించాయి. కేంద్ర ఆరోగ్య కటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ(ఫైనాన్స్) ఇంద్రాణి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాలకు ఆరుగురితో కలిపి ఏర్పాటుచేసిన రెండు వేర్వేరు బృందాలు ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు పర్యటించాయి. చిత్తూరు జిల్లాలో జాతీయ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ జోయ అలీ రిజ్వి నేతృత్వంలో బృందం చిత్తూరులోని బోధనాసుపత్రిని సందర్శించింది.



## డాక్టర్ పాశం జస్వంత్‌కు అభినందనలు

**గూడూరు, నవంబర్ 8:**
పాండిచ్చేరిలో మెడిసిన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కుమారుడు డాక్టర్ పాశం జస్వంత్‌కు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ నాయకులు ధన్యాసి విజయకుమార్ అభినందనలు తెలిపారు. జనరల్ మెడిసిన్‌లో యూనివర్సిటీలోనే అత్యధిక మార్కులతో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా పాశం జస్వంత్‌కి విజయకుమార్ శుభాకాంక్షలు తెలిపారు.



## కోనసీమ జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయంతో కృషి

*మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ..*

**డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, నవంబర్ 8:**
డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయ కృషి చేయడం జరుగుతుందని,గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల సంభవించిన మొ%శీ%థా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవసాయ , ఉద్యాన పౌరసరఫరాల మార్కెటింగ్, విద్యుత్ , వివిధ రెవెన్యూ సమస్యలు వైద్యవసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు అధికారులు సమ న్వయంతో సమర్ధవంత మైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు . మొ%శీ%థా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గర నుండి క్షేత్రస్థాయి జిల్లా యంత్రాంగం ప్రజాప్ర తినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన ముందస్తు హెచ్చ రికలు తీసుకున్న చర్యలు సఫలీకృతం కావడంతో నష్టాలను నివారించ గలిగామన్నారు. అయిన ప్పటికీ దురదృష్టవశాత్తు ఒక మహిళ చెట్టు పడి చనిపోవడం దురదృష్టకర మన్నారు .తుఫాను ప్రభావిత మండలాలలో వంట గృహ ఆస్తి నష్టాలు అంచనా రూప కల్పన ప్రక్రియ ఈనెల 7 తో ముగిసిందన్నారు రైతుల సకాలంలో నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు వ్యవసాయ ఉద్యాన అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పంటల పరిస్థితిపై వివరాలు అందించారు. బాధిత కుటుంబాలకు అందిన పునరావాస తాత్కాలిక సహాయక ఉపశ మన చర్యలను అడిగి తెలు సుకున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతీ నిరుపేదకు చేరాలని, లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్య మన్నారు ప్రజలకు మంచి పాలనను అందించాలన్న దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యు లకు వివరించారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. జిల్లాలో సమస్యగా ఉన్న డెల్టా ఆధునికరణ డ్రైనేజీలలో పూడుకు తేట పనుల కొరకు 12 కోట్లు సర్వేకి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన లు క్రోడీకరించి డెల్టా డ్రైనేజీ పూడికతీత ఆధునీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.. తుఫాన్ ప్రభావంతో పునరావాస్ కేంద్రాలకు వచ్చిన ముంపు బాధితు లకు పునరావాస ఉపశమన కార్యక్రమాల్లో భాగంగా 25 కేజీలు బియ్యం ఐదు రకాలు నిత్యవసరాలు తో పాటుగా 3వేల రూపా యల తాత్కాలిక ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. తుఫాన్ హెచ్చరికలు మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్యకార, చేనేత రంగ కార్మిక కుటుంబాలకు 50 కేజీలు బియ్యం ఐదు రకాలు ఇచ్చే అవసరాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పంట నష్టపరిహారాలను హెక్టా రుకు 17 వేల నుండి 25 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు అరటి నష్టపరి హారంగా హెక్టారుకు 35000 ఇస్తున్న ట్లు వెల్లడించారు. జిల్లాలో 99.5 శాతం ఈ క్రాప్ నమోదు కావడం జరిగిందన్నారు ఈ నెల 11 వరకు మిగిలిన శాతాన్ని పూర్తిచేసి నూటికి నూరు శాతం నమోదు చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే మూలంగా ఉత్పన్న మవుతున్న రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మండలానికి మూడు రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్రంగా సర్వే చేపడుతూ భవిష్యత్తులో రెవెన్యూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.



## హీలియం బెలూన్ ద్వారా భూ వాతావరణంలోకి శాటిలైట్ ప్రయోగం

**ప్రొద్దుటూరు, నవంబర్ 8**
చాపాడు మండలంలోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు మరోసారి తమ సృజనాత్మకత, ప్రతిభ చాటుకున్నారు. ఏరోలాంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్రాటాక్స్%-%2025 సమీప అంతరిక్ష అన్వేషణ మిషన్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ మిషన్‌లో భాగంగా విద్యార్థులు రూపొందించిన పికో హీలియం బెలూన్ సాటిలైట్ సుమారు 25 నుంచి 35 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగల సామర్థ్యం కలిగి ఉంది. సుమారు 900 గ్రాముల బరువున్న పెలోడ్ లో ఉష్ణోగ్రత, పీడనం, ఆర్ద్రత, యువి కిరణాలు, జీపీఎస్ స్థానం వంటి వాతావరణ వివరాలను నమోదు చేసే ఆధునిక సెన్సర్లు, కెమెరాలు అమర్చారు.
ఈ విషయమై కళాశాల కోఆర్డినేటర్ సందీప్ మాట్లాడుతూ ఈ సాటిలైట్ ద్వారా వాతావరణ కాలుష్యం, వర్షపాతం, ఉష్ణోగ్రత మార్పులను రియల్‌టైమ్‌లో మానిటర్ చేయవచ్చన్నారు. జీపీఎస్ ట్రాకర్ సహాయంతో సాటిలైట్ ప్రయాణ మార్గాన్ని గుర్తించి, సేకరించిన డేటాను విశ్లేషించవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో సీబీఐటీ వివిధ విభాగాలకి చెందిన 35 మంది విద్యార్థులు సుమారు 6 నెలలపాటు కృషి చేశారని తెలిపారు. ప్రయోగాన్ని ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి సద్దాఫ్ హుస్సేన్ పర్యవేక్షించగా, విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, రికార్డు నమోదు ప్రతిపాదనలు పంపుతున్నామని స్పష్టం చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ వి.జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇస్రో తరహాలో అంతరిక్ష పరిశోధనలో



*గాలిలోకి ఎగిరిన బెలూన్*

అడుగుపెట్టిన విద్యార్థుల ఈ విజయము సీబీఐటీ గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వి. లోహిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న వెంకటేశన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రుతి ఆనందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 'ప్రజా వైద్యం - ప్రజల హక్కు' కాపాడేందుకు కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఉధృతం

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..**

పాతపట్నం, నవంబర్ 8:
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'కోటి సంతకాల ప్రజా ఉద్యమం - రచ్చబండ' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందనతో ముందుకు సాగుతోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించాలనే లక్ష్యంతో రూ. 8 వేల కోట్లతో కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పీపీపీ పేరుతో ప్రైవేట్‌పరం చేయాలని చూస్తోంది. ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు.



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు వైద్య విద్య పూర్తిగా దూరం అవుతుంది. లక్షల కోట్లు విలువ చేసే ఈ ఆస్తులను అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తుల పరం చేయాలని కుట్ర జరుగుతోందిదన్నారు.
వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభమైన ఈ కోటి సంతకాల సేకరణ కేవలం సంతకం కాదు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కోటి గుండెల నిరసన. ప్రజా వైద్యం ప్రజల హక్కు అని నమ్మే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రతిపాదనను కూటమి ప్రభుత్వం వెంటనే విరమించుకోకపోతే, వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, విద్యపై వ్యాపారం చేయాలనే దుర్మార్గపు ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విరమించుకోవాలన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ కి సమర్పించి, కూటమి ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదలకు జరుగుతున్న నష్టాన్ని వివరించి, జోక్యం చేసుకోవాలని కోరతామన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ 'కోటి సంతకాల ప్రజా ఉద్యమం'లో పాల్గొని, ప్రభుత్వ మెడలు వంచి, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాలని అన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు బల్లెడ అప్పలరాజుకు సన్మానం

ప్రశంసించిన మంత్రి నారా లోకేష్..
స్పందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..

**పాతపట్నం, నవంబర్ 8:**
పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్‌లో బోటనీ ఉపాధ్యాయులు బల్లెడ అప్పలరాజు కళాత్మక బోధనా శైలితో విద్యార్థులకు విజ్ఞానాన్ని చేరువ చేస్తున్నారు. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ అంశాలను ప్రతిబింబించేలా ల్యాబ్‌ను సృజనాత్మకంగా తీర్చిదిద్దినందుకు ఎక్స్ వేదికగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పూలదండ వేసి,సాలువ కప్పి ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయుని కృషిని ప్రశంసిస్తూ,



*ఉపాధ్యాయుడు బల్లెడ అప్పలరాజుకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే ఎంజీఆర్*

ఇలాంటి నిబద్ధతతో పనిచేసే గురువులు విద్యార్థులకు నిజమైన ప్రేరణమని అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ

**నందలూరు, నవంబర్ 8 :**
జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీస్ ఎస్సై మన్నెం రామమోహన్, జి. వి. సుబ్బరాజు ల వితరణ తో అనాధ యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ అనాధలకు, వృద్ధులకు శీతాకాలం దృష్టిలో ఉంచుకుని వారి సౌకర్యార్థం దుప్పట్లు పంపిణీ చేయటం ద్వారా వారికి ఉపయోగ పడగలవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోదపోతుల రాము, గురు ప్రసాద్,



*అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు*

గంధం గంగాధర్, గండికోట కృష్ణ, తీగల కుంట వెంకటేష్, గుండు సురేష్, కొర్లకుంట సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పికి తోపుడుబండ్ల వ్యాపారుల విరాళాలు

**గూడూరు, నవంబర్ 8:**
గూడూరు పాత బస్టాండ్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తోపుడుబండ్ల వ్యాపారులుపార్టీకి ఆర్థిక సహాయం అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కులతత్వ మతతత్వ పెట్టుబడిదారీ వర్గాల కూటములకు ప్రత్యామ్నాయంగా మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో కాన్సీరాం నడిపించిన మార్గంలో బహుజనలకు అధికారం సాధించటమే బిఎస్పీ లక్ష్యం అని అన్నారు. బహుజన సమాజ్వాది పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలో అధికారంలోకి రావాలన్నారు. బహుజన ఉద్యమం బలపడటం కోసం బహుజన రాజ్యం సాధించటం కోసం పోరాటం చేస్తుందన్నారు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మీజూరు సుబ్రమణ్యం మాట్లాడుతూ పార్టీ ఆర్థిక సహాయం కోసం అందరూ సహకరించాలని ముఖ్యంగా కార్యకర్తలు అందుబాటులో ఉండాలన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ముందుంటామని తెలియజేశారు. త్వరలో ప్రతి గ్రామ నగర పట్టణాల్లో బీఎస్పీ పార్టీ ప్రజల్ని తమ పార్టీ బలపడేందుకు ముందుకు వస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాశిన భాస్కర్ గౌడ్ , గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మీజూరు సుబ్రహ్మణ్యం , గూడూరు నియోజకవర్గ రెండవ ఇన్చార్జి ఎల్.వి సుబ్బయ్య , పోలీ పుల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు బల్లి శాంతి కార్యకర్త తోపు తోపుడుబండ్ల నాయకులు శివయ్య గూడూరు రూరల్ ఉపాధ్యక్షులు తిరగబత్తిన శేషయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



*విరాళాలు అందించిన తోపుడు బండ్ల వ్యాపారులు*

## బిజెపిలో చేరిన కుమ్మర రమణయ్య

కండువా కప్పి ఆహ్వానించిన
జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు..

**పాతపట్నం, నవంబర్ 8:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై హిరమండలం ప్రాంతానికి చెందిన స్టైల్ ప్లస్ టైలర్ కే.రమణయ్య జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో రమణయ్య పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు తేజేశ్వరరావు రమణయ్యకు పార్టీ కండువా కప్పి, దుస్సాలువాతో సత్కరించి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కే. రమణయ్య మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు నచ్చి, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి చేస్తున్న అపారమైన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పనుకు సూర్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బడే తాతారావు, పాయల శంకరరావు, పాతపట్నం మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, మండల కార్యదర్శి లింగాల వెంకటకృష్ణ, చంద్రం తదితరులు పాల్గొన్నారు. రమణయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.



*కుమ్మర రమణయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు*

## పెద్దమల్లిపురంలో కోటి సంతకాల సేకరణ

**పాతపట్నం, నవంబర్ 8:**
కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని పాతపట్నం మండలం పెద్ద మల్లిపురంలో ఆర్‌టిఐ అధ్యక్షుడు ఏనుగుతల సూర్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, రైతులు, వృద్ధులు, నిరుద్యోగులు, తల్లులు, విద్యార్థులు, గృహిణులు, ప్రతి ఒక్కరికి మోసం చేస్తున్న కూటమి నాయకులు ప్రభుత్వాన్ని నడిపేందుకు అర్హులు కారని అన్నారు. తెలుగుదేశం పాలన వస్తే రైతుకు భయం వేస్తుంది. చంద్రబాబు నాయుడు పరిపాలించిన ప్రతీ సారీ రైతుకు అతివృష్టి లేకపోతే అనావృష్టి అని రైతులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



*ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం*

## 14న పరీక్ష తేదీ మార్చండి

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు అంకాల్ కొండయ్య ..

**ప్రొద్దుటూరు, నవంబర్ 8:**
14వ తేదీ బాలల దినోత్సవ సందర్భంగా సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్ష తేదీ మార్పు చేయాలని ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ మార్తల వెంకట కృష్ణారెడ్డికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు అంకాల్ కొండయ్య వినతి పత్రం సమర్పించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రారంభిస్తూ షెడ్యూల్ ఇవ్వడం జరిగిందన్నారు .అందులో నవంబర్ 14 తేదీ ఉదయం , సాయంత్రం కూడా పరీక్షలు ఉన్నట్టు షెడ్యూలు ఇవ్వడం జరిగింది. ఆ రోజు బాలల దినోత్సవం ఉన్నందున పిల్లలు ఆనందంగా ఆటలు పాటలు పాల్గొనే అవకాశం ఉంది .కాబట్టి దయచేసి 14వ తేదీ ఉన్న పరీక్షలు 19 పరీక్షలన్నీ పూర్తి అయిన వెంటనే నిర్వహించడానికి అనుకూలంగా తేదీని మార్పు చేయాలని డైరెక్టర్ మార్తల వెంకట కృష్ణారెడ్డిని కోరడం జరిగిందని ఆయన తెలిపారు.అదేవిధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు గోదావరి ప్రాంతంలోని కొన్ని జిల్లాలలో కార్తీకమాసంలోని మూడవ సోమవారం నోములు నోచుకుంటూ పండగలు చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకునేటువంటి సంప్రదాయం ఉందన్నారు. అందువల్ల ఎక్కువమంది పిల్లలు పాఠశాలలకు హాజరయ్యే అవకాశం లేదు. కావున కార్తీక సోమవారం మూడోవారమైన పదో తేదీ కూడా పరీక్ష నిర్వహణపై ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సి ఆర్ టి డైరెక్టర్ ని కోరిన ఎస్ఎల్టీ అధ్యక్షులు అంకాల కొండయ్య, ప్రధాన కార్యదర్శి గా%శీ%ర్ల పర్తి శివానందరెడ్డి కోరారు.



## విపిఆర్ నేత్ర మొబైల్ వాహన సేవలను సద్వినియోగం చేసుకోండి

యువ నాయకులు మారినేని రామకృష్ణ..

**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 8:**
విపిఆర్ నేత్రను సద్వినియోగం చేసుకోవాలని యువ నాయకులు మారినేని రామకృష్ణ అన్నారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీపీఆర్ నేత్ర బస్సు వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో సోమవారం తూర్పురొంపిదొడ్ల గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు విపిఆర్ నేత్ర వాహనం గ్రామంలో అందుబాటులో ఉంటుందన్నారు. కంటి సమస్య ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు , మందులు అందిస్తారన్నారు. ఎవరికైనా కంటి శత్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# “గాడి తప్పిన” మదనపల్లె మున్సిపల్ పాలన!

### అస్తవ్యస్తంగా పట్టణ ప్రణాళిక, శానిటరీ, ఇంజనీరింగ్ విభాగాలు.. మేనేజరుతో సహా పలు సెక్షన్ హెడ్ కుర్చీలన్నీ ఖాళీ.. ఉన్నవారికే అదనపు బాధ్యతలు.. అవినీతి ఉద్యోగులపై విచారణ నివేదికలు ఏమైనట్లు... మదనపల్లె మున్సిపాలిటీ తీరే వేరయా..

**మదనపల్లె, నవంబర్ 8 :**
మరో రెండు మాసాలలో మదనపల్లె జిల్లా కేంద్రం కాబోతోంది. దీంతో పాటు ప్రస్తుతం సెలక్షన్ గ్రేడ్ స్థాయిలో మదనపల్లె మున్సిపాలిటీ సైతం కార్పోరేషన్ దిశగా అడుగులు వేస్తోంది. అయితే పురపాలికలో పాలన గాడి తప్పుతోంది. స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ రాయచోటిలో పూర్తిస్థాయి అధికారులు ఉన్నారు. పక్కనే ఉన్న గ్రేడ్-2 పుంగనూరు మున్సిపాలిటీలో సైతం అనుకున్నంత కార్యాలయ ఉద్యోగులు మెండుగా ఉంటున్నారు. పుంగనూరు, రాయచోటి, రాజంపేట, పలమనేరు మున్సిపాలిటీలు పోలిస్తే మదనపల్లె మున్సిపాలిటీ కీలకమైనది చెప్పవచ్చు. పురపాలిక పరిపాలనలో కీలకమైన ఇంజనీరింగ్, మేనేజరు, రెవెన్యూ అధికారి, పట్టణ ప్రణాళిక టౌన్‌ప్లానింగ్ అధికారి, సెక్షన్ హెడ్‌తో పాటు పలు సెక్షన్ హెడ్ సీట్లన్నీ దాదాపు ఖాళీ అయ్యాయి. కొంతమందికి పదోన్నతుల బదిలీ, కొంతమంది డిప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాలకు వెళ్ళడం, ఇటీవలే మేనేజరు పదోన్నతి బదిలీ కావడంతో.. ఆ సీటు కూడా ఖాళీ అయింది. దీంతో ప్రజలకు సేవలు మాత్రం మృగ్యంగా మారాయి.

**అమ్మో.. మదనపల్లె మున్సిపాలిటీనా.. మాకొద్దు...**
మదనపల్లె మున్సిపల్ కార్యాలయ పరిపాలన అధికారులలో కొంతమంది బదిలీపై, మరికొందరు పదవీ విరమణ చెందడం వలన, వారి స్థానంలో కొత్తవారు మదనపల్లె మున్సిపాలిటీకి రావడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఒకప్పుడు మదనపల్లె మున్సిపాలిటీకి కోరిమరీ బదిలీపై వచ్చే అధికారులు.. వామ్మో.. ఆ మదనపల్లె మున్సిపాలిటీ మాకొద్దని తేల్చి చెప్పేస్తున్నారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ, ఇద్దరు డీఈలు, నలుగురు ఏఈలు పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఒక మహిళా డీఈ, ఒక రెగ్యులర్ ఏఈ, పర్యావరణ మహిళా ఇంజనీర్ ఒకరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. మరొక డీఈ ఉన్నప్పటికీ.. నామమాత్రంగా ఉంటున్నారు. దీనిపై కమీషనర్ ఉన్నతాధికారులకు రిపోర్టు చేయక పోవడం గమనార్హం. సచివాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి మున్సిపల్ ఏఈగా పని చేయించు కుంటున్నారు. కొత్తగా బదిలీపై మదనపల్లె మున్సిపాలిటీకి రావడానికి వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం.

పరిపాలనంతా జూనియర్, సీనియర్ అసిస్టెంట్లే కీలకం.
మదనపల్లె మున్సిపల్ పరిపాలన అంతా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్లకే అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో పని ఒత్తిడి, ఖాళీ సీట్లలో పేరుకుపోయిన రికార్డులు సరి చేసుకోవడం కుదరక, ఖాళీగా ఉన్న సెక్షన్ హెడ్ స్థానాలలో అదనపు బాధ్యతలు నామ మాత్రంగా నిర్వర్తిస్తుండటం పాలన గాడి తప్పుతోంది. ఏడాది కితమే మున్సిపల్ సాధారణ బదిలీలు జరిగాయి. మున్సిపాలిటీలో అన్నీ పోస్టులు పూర్తిస్థాయిలో ఉన్నాయి. పరిపాలన, అడ్మినిస్ట్రేషన్ నడిపించే మున్సిపల్ మేనేజరు పోస్టు, గత కొంతకాలంగా ఖాళీగానే ఉంటోంది. మేనేజర్‌గా పనిచేస్తున్న ఓ మహిళ వీఆర్ఎస్ తీసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ తర్వాత పాలనంతా మేనేజర్ చేతిలో ఉంటది. అలాంటి స్థానంలో ఇంజనీరింగ్ సెక్షన్ హెడ్‌గా పనిచేస్తున్న పాండురంగయ్య ఇన్‌చార్జ్ మేనేజరుగా వ్యవహరించారు. బి.కొత్తకోట నగరపాలన కమీషనర్‌గా పనిచేస్తున్న మనోహర్ మదనపల్లె మున్సిపల్ మేనేజరుగా తొమ్మిదినెలల కితం బాధ్యతలు చేపట్టగా, ఇటీవల పీకేఎం ఉడా సెక్రటరీగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆ స్థానంలో ప్రస్తుత అకౌంట్స్ అధికారి ప్రకాష్ అదనంగా మేనేజర్ పోస్టు బాధ్యతలు చేపట్టారు. ఇదిలావుండగా.. మున్సిపాలిటీకి ఆర్థికవనరులు సమకూర్చే రెవెన్యూ అధికారి పోస్టు గత ఆరు మాసాలుగా ఖాళీ ఉంటోంది. ఆ పోస్టులో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఒకరు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఏప్రిల్ నుంచీ అక్టోబరు వరకు ఏడునెలల వారపుసంత, దినసరి కూరగాయల మార్కెట్‌ల వేలంపాట నిర్వహణలో అధికార పార్టీ కనుసన్నలలో జరిగింది. మున్సిపల్ పాలకపక్షం కౌన్సిల్ సమావేశాలలో వేలంపాట నిర్వహణ అంశాన్ని రద్దు చేస్తూ వచ్చారు. దీంతో మార్కెట్ వసూళ్ళ ప్రక్రియ కొలిక్కి రాకపోగా, వార్డు సచివాలయ ఉద్యోగులే నామమాత్రపు వసూళ్లు చేయడం, కొందరు ప్రజాప్రతినిధుల అండతో కొంతమంది దినసరి, వారపుసంత వసూళ్ళు చేసుకుని సొమ్ము చేసుకోవడంతో మున్సిపల్ ఖజానాకు భారీగా గండిపడింది. ఇటీవల జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలపడంతో 5 నెలల కాలానికి టెండరు ఆమోదించారు.

**టౌన్ ప్లానింగ్‌లో ఆడిందే ఆట.. పాడిందే పాట..**
పట్టణ రూపురేఖలు మార్పుచేసే టౌన్ ప్లానింగ్ విభాగంలో క్షేత్రస్థాయి ప్లానింగ్ సెక్రటరీలు కొందరు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో కలికిరి మండల సర్వేయర్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించినా అందుబాటులో ఉండకపోవడం, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌లు లేకపోవడం, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్.. వారంలో రెండురోజులు బి.కొత్తకోటలో విధులు నిర్వర్తిండటంతో పట్టణంలో పర్యవేక్షణ కరువైంది. దీంతో అనధికారిక నిర్మాణాలు అధికం అవుతున్నాయి. ఒకవేళ కొత్త ఇంటి నిర్మాణానికి అనుమతి ఉన్నా.. అనుమతికి మించి అనధికార నిర్మాణాలు అడ్డుకోవడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు. అంతే కాకుండా ప్రధాన రహదారులు, చిన్నపాటి లింకురోడ్లు, పాదచారుల ఫుట్‌పాత్‌లు, కాలువలు సైతం ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారుల ప్రక్కనే అనధికారిక కమర్షియల్ భవన నిర్మాణాలు జరుగుతున్నా.. క్షేత్రస్థాయి ప్లానింగ్ సెక్రటరీలకు తెలిసినా.! తెలియనట్లు వ్యవహరిస్తూ.. మున్సిపల్ ఖజానాకు గండి కొడుతున్నారు. ఈ విషయం టౌన్‌ప్లానింగ్ విభాగ అధికారికి, మున్సిపల్ కమీషనర్‌లకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకుండా, వార్డు ప్లానింగ్ సెక్రటరీలకే వత్తాసు పలుకుతుండటం కొసమెరుపు. పట్టణంలో ప్రధాన కూడళ్ళ వద్ద అనధికార హోర్డింగులు వెలుస్తున్నా.. టౌన్ ప్లానింగ్ క్షేత్రస్థాయిలో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇటీవల జరిగిన బదిలీలలో ప్లానింగ్ సెక్రటరీలు పట్టణంలోనే.. వారికి అనుకూలమైన చోటే వేయించు కొన్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అనాధికార భవనాలను అడ్డుకోకుండా, వారికే అనుకూలంగా ఉన్నతాధికారికి వివరిస్తూ లబ్ధి పొందుతున్నట్లుగా పలు ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టణంలోని వార్డు ప్లానింగ్ సెక్రటరీలుగా గత అయిదేళ్ళ వైసీపీ పాలనలో కీలకంగా వ్యవహరించిన కొందరు.. నేడు బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌లుగా, సర్వేయర్లుగా చలామణి అవుతూ మున్సిపల్ ఖజానాకు గండికొడుతున్నట్లు కూడా తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అనగా వార్డులలో వారు ఏమి చెబితే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కార్యాలయంలో జరుగుతోంది. పూర్తిస్థాయి అధికారాలు మాకే ఉన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా తెలియనట్లు మిన్నకుండి పోతున్నారు.




ఇటీవల మున్సిపల్ మేనేజరు బదిలీ కావడంతో

**కార్యాలయానికే పరిమితం ఇంజనీ”రింగ్”**
మదనపల్లె మున్సిపాలటిలో ఇంజనీరింగ్ విభాగంలో ఇటీవల పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌కు గ్రేడ్-3 మేనేజర్‌గా పదోన్నతి రావడంతో బదిలీ వెళ్ళిపోయారు. శానిటేషన్ సెక్షన్ హెడ్‌గా పనిచేస్తూ.. మున్సిపల్ సీ-2 సెక్షన్‌కు బదిలీ అయ్యారు. కొన్నాళ్ళ పాటు ఆ పోస్టులో కొనసాగి.. ఇటీవల ఇంజనీరింగ్ సెక్షన్ హెడ్‌గా వెళ్ళారు. ప్రధానం రోడ్లు, కాలువలు, నీటి సరఫరా, బోర్లు, పట్టణాభివృద్ధి పనుల ప్రతిపాదనలు, పనుల పర్యవేక్షణ, నీటి సరఫరా పర్యవేక్షణ వంటి ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ, ఇద్దరు డీఈలు, నలుగురు ఏఈ పోస్టులు ఉండాలి. అయితే ఇద్దరు డీఈలు ఉన్న.. ఒక డీఈ మాత్రమే కార్యాలయానికే పరిమితమయ్యారు. మరొక డీఈ ఉన్నా.. నామమాత్రంగా విధులకు హాజరై వెళుతున్నారు. ఒక రెగ్యులర్ ఏఈ, నీటి సరఫరా, బోర్లు మోటార్లు వంటి వాటిపై పర్యవేక్షణ చేస్తుండగా, సచివాలయం నుంచీ ఒక చిరుద్యోగిని ఏఈగా నియమించుకుని కార్యాలయంలో డీఈతో పాటు విధులు నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఇంజనీర్ శానిటేషన్ విభాగం పర్యవేక్షిస్తుండగా సివిల్ పనుల బాధ్యతలు కూడా అప్పగించారు. పట్టణంలో జరుగుతున్న సిమెంట్‌రోడ్లు, కాలువలు, కల్వర్టు పనులు నాసిరకం పనులు జరుగుతున్నా కాంట్రాక్ట్ వర్క్ ఇన్స్‌పెక్టర్ల పర్యవేక్షణ నామమాత్రంగా ఉంది. అభివృద్ధి పనులన్నీ నాసిరకంగా జరుగుతున్నాయని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు గొంతెత్తి అరుస్తున్నా అటు కాంట్రాక్టర్లతో ఇంజనీ”రింగ్” అవుతున్నట్లు పలు ఆరోపణలు వినవస్తున్నాయి. ఆయా వార్డులలో అమినిటీ ఇంజనీర్‌లు ఉన్నప్పటికీ నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అమినిటీ విధులపై పర్యవేక్షణ కరువైంది.



మదనపల్లె మున్సిపల్ కార్యాలయం


గత ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న రెవెన్యూ అధికారి కుర్చీ

**అస్తవ్యస్తంగా శానిటరీ విభాగం..**
ప్రజారోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటరీ విభాగం పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. గత కొంతకాలంగా శానిటేషన్ పనులను పర్యవేక్షణ చేయాల్సిన శానిటరీ సూపర్‌వైజర్ పోస్టు ఉన్నా.. అధికారి లేకపోవడం శానిటరీ విభాగంలో “ఎవరికి వారే.. యమునాతీరే..” అనేవిధంగా కొనసాగుతోంది. ఈ శానిటరీ సెక్షన్ హెడ్‌కు అదనంగా సీ-2 సెక్షన్ బాధ్యతలు అప్పగించారు. రెండున్నర లక్షల జనాభా కలిగిన మదనపల్లె పట్టణంలో 35 వార్డులు, 44 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వార్డు శానిటరీ సెక్రటరీలు ఎవరు ఎక్కడ ఎప్పుడు పనిచేస్తున్నారో.. తెలియదు. ఆయా వార్డు ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు.. శానిటరీ వర్కర్ల పనులపై ఉదయం మధ్యాహ్నా వేళలలో వార్డు శానిటరీ సెక్రటరీలు పర్యవేక్ష చేయాల్సి ఉంది. ముందుగా వర్కర్లకు బయోమెట్రిక్ వేయించుకుని వార్డులో పనులు కేటాయించాల్సి ఉంది. 112 మంది రెగ్యులర్ శానిటరీ వర్కర్లలో ప్రస్తుతం 57 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తుండగా, వారిలో సగం మంది బదిలీ వర్కర్లను పెట్టుకున్నారు. అసలు బదిలీ వర్కర్లు పనులు చేయకపోయినా.. రెగ్యులర్ వర్కర్‌కి వచ్చే నెలసరి వేతనాల నుంచీ బదిలీ వర్కర్ పేరుతో.. కొందరి యూనియన్ నాయకులతో చేతులు కలిపి చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే కాంట్రాక్టు కార్మికులు 157 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తూ ఉన్నట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. వీరిలో కొంతమంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ఇళ్ళల్లో అధికారికంగా పనులు చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ప్రతి వర్కర్‌కి ఉదయం మధ్యాహ్నా వేళల్లో విధులకు హాజరయ్యే క్రమంలో బయోమెట్రిక్ వేస్తున్నారు. ఇదిలా వుండగా శానిటరీ వర్కర్ల వేతనాలు మాత్రం.. మ్యానువల్ అటెండెన్స్ రిజిస్టర్ కాపీలతో వేతన బిల్లులు పెట్టడం విడ్డూరంగా ఉంది. ఏ శానిటరీ ఒక్కరూ నెలలో ఒక్కరోజు కూడా గైర్హాజరు, సెలవు తీసుకోలేదని వేతనాల బిల్లులను ఆ సెక్షన్ హెడ్ ప్రతినెలా మంజూరు చేసేస్తున్నారు. విధులకు గైర్హాజరు అయిన శానిటరీ వర్కర్ల నుంచీ కొంతమంది ప్రైవేటుగా డబ్బులు వసూళ్ళకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారని బహిరంగ ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టణంలో పార్కుల పర్యవేక్షణ కరువైంది. కొన్ని పార్కులు దీనాస్థిలో కొట్టుమిట్టాడుతున్నాయి. తగినంత సిబ్బంది లేకపోవడమే. కంపోస్టుయార్డ్ నిర్వహణ, పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. పట్టణం నుంచీ చెత్త తరలించే ప్రైవేట్ ట్రాక్టర్లు నామమాత్రంగా తరలిస్తున్నా.. పూర్తిస్థాయిలో నెలసరి బిల్లులు మంజూరు చేసేస్తున్నారు.

**అవినీతిపై అధికారుల నివేదికలు ఏమైనట్లు..**
తీగ లాగితే డొంక కదిలినట్లుగా అవినీతి అక్రమాలు, వసూళ్ళపై.. ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. ఎన్నడూ లేనివిధంగా గత మూడేళ్ళుగా మదనపల్లె మున్సిపాలిటీ అవినీతికి కేరాఫ్‌గా మారుతోంది. కాసులు ఇవ్వనిదే పనులు జరగవు అన్నది ప్రక్కన పెడితే పరిపాలన పరంగా జరుగుతున్న అవినీతికి అంతు చిక్కడం లేదన్నది బహిరంగ ఆరోపణలు వినవస్తున్నాయి. పత్రికలలో వస్తున్న కథనాలపై మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందిస్తున్నప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ఒకడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి.. అనే విధంగా జరుగుతూ.. ఉంది. గత రెండుమూడేళ్ళుగా శానిటరీ వర్కర్ల పీఎఫ్ సొమ్ములు స్వాహాచేసిన మహిళా ఉద్యోగినిపై చర్యలు తీసుకోవడం ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. 2022-23 మున్సిపల్ దినసరి కూరగాయల మార్కెట్ కాంట్రాక్టు తీసుకున్న గుత్తేదారులు మున్సిపల్ ఖజాన చెల్లించాల్సిన సొమ్ములలో.. కొంతమేర రూ.29లక్షలు చేతివాటంతో స్వాహా చేసిన మున్సిపల్ అవినీతి ఉద్యోగుల విషయంలో ఉన్నతాధికారులకు రిపోర్టు రాయలేక పోవడం పత్రికలలో వచ్చిన వచ్చిన కథనాలపై స్పందించిన ఆర్‌డీ.. షరాబు రెడ్డిప్రకాష్, పూర్వ రెవెన్యూ అధికారి, ప్రస్తుత బి.కొత్తకోట మున్సిపల్ కమీషనర్ పల్లవి, ఆ సెక్షన్ క్లర్క్ రామ్మూర్తిలకు ఈ ఏడాది మే 8న మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆపై జరిగిన విచారణ నివేధికలు ఏమయ్యాయి. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు మాత్రం మృగ్యంగా మారాయి. అయితే అవినీతి అక్రమాలకు పాల్పడినవారు యథేచ్ఛగా విధులకు హాజరవుతున్నారు.

**“గాడితప్పిన” మున్సిపల్ “పాలన”..**
మదనపల్లె మున్సిపల్ కార్యాలయంలో పరిపాలనా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతోంది. కొందరు అటెండర్ల నుంచీ సెక్షన్ స్థాయి ఉద్యోగుల వరకు.. ఉద్యోగుల కదలికల (మూమెంట్) రిజిస్టర్ ఉన్నప్పటికీ ఎవరికి వారే యమునా తీరే.. అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది ఉద్యోగులు ఉదయం కార్యాలయానికి వచ్చి ఎఫ్ఆర్ఎస్ (అటెండెన్స్) ఉదయం 10.30కు వేసుకుని.. కొంతసేపు అలా తిరుగుతూ.. బయటకు వెళ్ళిపోతున్నారు. తిరిగిన సాయంత్రం 4గంటలకు కార్యాలయానికి చేరుకుని 5గంటలకు అటెండెన్స్ వేసుకుని ఇళ్ళకు వెళ్ళి పోతున్నారు. ప్రధాన సెక్షన్ విభాగాలు మినహా.. కొంతమందికి కార్యాలయంలో సెక్షన్ పనులు లేకపోగా.. వారు యధేచ్ఛగా బయట సంచారం చేసుకుంటున్నారు.

**కరువైన “ఉన్నత” అధికారుల పర్యవేక్షణ..**
అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట మున్సిపాలిటీలతో పోలిస్తే మదనపల్లె మున్సిపాలిటీ చాలా కీలకమైనది. మున్సిపాలిటీలో జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు మేనేజరు, ఆర్ఓ, టీపీఓ, ఈఈ, డీఈ, ఏఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సూపర్‌వైజర్లు పోస్టుల కుర్చీలు ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. ఏడాది కితం బదిలీలపై వచ్చిన వారిలో ఒక్కొక్కరూ పదోన్నతులు పొందుతూ.. గత ఆరునెలలుగా ఒక్కొక్క కుర్చీ ఖాళీ అవుతూ వస్తున్నాయి. ఇదిలా వుండగా ఇతర ప్రాంతాల నుంచీ మదనపల్లె మున్సిపాలిటీకి రావడానికి విముఖత చూపుతున్నట్లు సమాచారం. రావడానికి బయపడుతున్నట్లు కూడా తెలుస్తోంది. దీనికి తోడుగా.. గత మూడున్న సంవత్సర కాలంలో రీజినల్ డైరెక్టర్ కానీ, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే.. పాలన అంతా అస్తవ్యస్తంగా మారిపోయింది. కమీషనర్ స్థాయి అధికారి ఆదేశాలు సైతం లెక్కచేయడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

## కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమలకు శంకుస్థాపన

### వర్చువల్ ద్వారా ప్రారంభించిన సీఎం చంద్రబాబు .. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించిన కూటమి నేతలు..

రామకుప్పం, నవంబర్ 8 :
కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఏడు పరిశ్రమలకు వర్చువల్ ద్వారా పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ,సంస్థ ప్రతినిధులు ప్రజలు, మహిళలు ,కూటమి నేతల సమక్షంలో పరిశ్రమల శంకుస్థాపన చేసి కుప్పం ప్రజలకు అంకితం చేశారు. కూటమి నేతలు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తుంటారు. సీఎం చొరవతో నియోజకవర్గంలో ఏడు పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అహర్నిశల కృషి చేశారన్నారు. 2027 నాటికి పరిశ్రమలు స్థాపనతో నియోజకవర్గం దశా దిశా మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, సీతాపతి,రామ్మూర్తి, చలపతి,చిన్నకృష్ణ, గుర్రప్ప వెంకట్రామే గౌడు, కృష్ణ నాయక్, గంట్లప్ప గౌడు, రఫీ, జయశంకర్,కామరాజు నాయక్,నందా రెడ్డి,విశ్వనాథ్, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.


వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు

## ఘనంగా కనకదాస జయంతి

**పలమనేరు, నవంబర్ 8 :**
పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీదాస శ్రేష్ట కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలమనేరు నియోజకవర్గ కురబ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటానికి పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. కనకదాసు చూపించిన మంచి మార్గంలో అందరూ నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం సైతం కనకదాసు జయంతిని అధికారికంగా ప్రకటించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, కురబ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడు, నాగభూషణం, సుబ్బన్న, ఈశ్వర్ గౌడ్, శివ, విశ్వనాధ, చలపతిలతో పాటు కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, దిలీప్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


కనకదాసు చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, కురబ సంఘం నాయకులు


కనకదాసు చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, కురబ సంఘం నాయకులు

## నేడు తిరుమలలో కార్తీక వన భోజనం

**తిరుమల, నవంబర్ 8:**
కార్తీక వన భోజన కార్యక్రమం నవంబరు 9వ తేదిదీ తిరుమలలోని గోగర్భం సమీపంలో గల పార్వేటమండపంలో జరుగనుంది. పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు చిన్న గజవాహనంపై, ఉభయనాంచారులు పల్లకిపై ఆలయంనుంచి బయలుదేరి ఊరేగింపుగా పార్వేటమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుండి 12 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిసారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అటు పిమ్మట మధ్యాహ్నం 1 నుండి 2 గంటల నడుమ కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి అలయంలో నిర్వహించు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేశారు.

## 11న ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా

**మంత్రి కొలుసు పార్థసారధి**

**ఏలూరు , నవంబర్ 8:**
ఈనెల 11 వతేదీన అగిరిపల్లి లో మెగా జాబ్ మేళా నిర్వహించి 1135 కి పైగా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9 నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 1135 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

# రజనీకి అరుదైన గౌరవం



అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్‌ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈఎ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

# రాజ్ తరుణ్ హీరోగా చిరంజీవ



దర్శకత్వ కోరిక తీర్చుకున్న జబర్దస్త్ అదిరే అభి 'జబర్దస్త్'తో బుల్లితెర ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన వేణు, ధన్‌రాజ్‌లాంటి కమెడియన్లు.. దర్శకులుగా ఎమోషనల్ చిత్రాలు తీసి మెప్పించారు. అదే షోతో సందడి చేసిన అదిరే అభి (అభినయ కృష్ణ) డైరెక్టర్ కావాలన్న తన ఎన్నో ఏళ్ల కలను 'చిరంజీవ' తో నెరవేర్చుకున్నారు. సోషియో ఫాంటసీ టచ్‌తో ఎంటర్‌టైనర్‌గా దాన్ని రూపొందించారు. రాజ్‌తరుణ్ హీరో, కుషిత కల్లపు హీరోయిన్‌గా తీసిని మూవీ ఓటీటీ 'ఆహా' లో రిలీజ్ అయింది. హైదరాబాద్‌కు చెందిన శివ (రాజ్‌తరుణ్)కు దూకుడెక్కువ. ఆ వేగమే అతడిని అంబులెన్స్ డ్రైవర్‌ని చేస్తుంది. ఇతరుల ఆయుష్షు ఎప్పటి వరకూ ఉందో తెలుసుకునే పవర్ తనకు ఉందని ఓ రోడ్డు ప్రమాదంతో శివకు అర్థమవుతుంది. దాన్ని 'క్యాష్' చేసుకుని, తన అప్పులన్నీ తీర్చేయాలని నిర్ణయించుకుంటాడు. కార్పొరేటర్ సత్తు పహిల్వాన్‌తో ఓ డీల్ మాట్లాడతాడు. ఆ ఒప్పందమేంటి? డబ్బు కోసం అలా చేయడం తప్పని భావించిన తర్వాత శివ ఏం చేశాడు? ఓ భారీ ప్రమాదం నుంచి ఎంతోమందిని రక్షించేందుకు ప్రయత్నించిన శివకీ, స్థానిక ఎమ్మెల్యేకీ ఉన్న వైరం ఏంటి? తోటి మనిషి ఆయుష్షు ఎంతో చెప్పే వరం శివకు ఎలా వచ్చింది? తదితర అంశాల సమాహారమే 'చిరంజీవ'.అకాల మరణం చెందిన హీరో నరకానికి వెళ్లి.. యముడిని ప్రశ్నించడాన్ని, యముడే భూమ్మీదకు రావడాన్ని కొన్ని చిత్రాల్లో చూశాం. 'చిరంజీవ' కూడా అలా యముడి చుట్టూ అల్లుకున్న కథే. కానీ, ఇందులో ఆయన గురించి చెప్పే సన్నివేశాలే తప్ప ప్రత్యేకంగా పాత్రంటూ ఉండదు. మనిషి చావుకు నిజంగా యమధర్మారాజే కారకుడా? అని ప్రశ్నించుకునేలా చేస్తుందీ చిత్రం. హీరో పొందిన వరం గురించి సినిమా ప్రారంభంలోనే తెలుస్తుంది. దాన్ని ఎలా వాడాడన్నదే కీలకం. అంబులెన్సు డ్రైవర్‌గా కథానాయకుడి పరిచయం, వెహికల్‌ను వేగంగా నడపకపోవడాన్ని కారణంగా చెబుతూ మృతుల బంధువులు అతడితో వాగ్వాదానికి దిగడం, దాంతో అతడు మరో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేయడం.. ఇలా సరదా సన్నివేశాలతో ప్రారంభమవుతుందీ సినిమా. చిన్న ప్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌తోనే శివ బాల్యం, కుటుంబ నేపథ్యం, అతడిది మామూలు జాతకం కాదని ప్రేక్షకుడికి అర్థమవుతుంది. అయితే కథను 'యమలోకా'నికి షిఫ్ట్ చేయకుండా జనజీవన స్రవంతి చుట్టూనే తిప్పారు. అందుకే ఇందులో విజువల్స్ కన్నా వాస్తవానికే అధిక ప్రాధాన్యముంది. తనకున్న వరమేంటో ఒకానొక సమయంలో గ్రహించిన శివ.. దాని ద్వారా డబ్బులు సంపాదించే ప్రయత్నాలు నవ్వులు పూయిస్తాయి. అయితే, లాజిక్స్ పట్టించుకోకపోతేనే అందులోని ఫన్ ఆస్వాదించగలం. అనుకోకుండా ఓ గుడికి వెళ్లిన శివలో మార్పు వచ్చినప్పటి నుంచి కథ మరో టర్న్ తీసుకుంటుంది. దాని కోసం అల్లుకున్న ఎమోషనల్ సీన్లు పెద్దగా ప్రభావం చూపవు. ఎమ్మెల్యే- శివల మధ్య చిత్రీకరించిన ఘర్షణ సీక్వెన్స్‌లోనూ కామెడీని జోడించడంతో అది ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. తన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గ రోల్ కావడంతో రాజ్ చెలరేగిపోయారు. హీరోయిన్ కుషిత కల్లపు అందం, అభినయంతో ఆకట్టుకుంటుంది. రచ్చ రవి తదితరులు చిన్న పాత్రల్లో సందడి చేశారు. దర్శకుడిగా అభి తొలి ప్రయత్నం మెప్పిస్తుంది.

......................................................

# విజయ్‌ని పెళ్లి చేసుకుంటున్నా



ఎట్టకేలకు రష్మిక తన పెళ్లిపై క్లారిటీ ఇచ్చారు. నటుడు దేవరకొండ విజయ్‌ను విశాహం చేసుకో బోతున్నట్లు చెప్పారు. అలాగే ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు అనుకున్నదే నిజమని ఒప్పుకున్నారు. తన కోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గతకొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండింగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్న సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నట్లు వివరించారు. నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా అని చెప్పారు. ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు. అక్టోబర్ 3న రష్మిక, విజయ్‌ల నిశ్చితార్థం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈ మధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. ఇప్పుడు విజయ్‌తో పెళ్లి విషయంలో స్పష్టమైన సమాధానమిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.




# కాశ్మీర్‌లో వాలిన అనుమానం పక్షి

సిద్దు జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు సినిమాతో రైటర్ కమ్ డైరెక్టర్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు విమల్ కృష్ణ. తాజాగా విమల్ కృష్ణ మరో క్రేజీ ఎంటర్‌టైనర్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం అనుమాన పక్షి. ఈ మూవీ టీం కశ్మీర్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. జీరో అనుమానంతో కశ్మీర్ షెడ్యూల్ పూర్తయిందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో రాగ్‌మయూర్ అండ్ టీం దిగిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్‌తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు తర్వాత చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నాడు. ప్రిన్స్ సెసిల్, చరిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక

మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్టులు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.